
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
బుధవారం 30 ఏప్రిల్ 2025 | 5



రాజమహేంద్రవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 41.0 (మంగళవారం)
కనిష్ఠం : 25.0


మంగళవారం మధ్యాహ్నం యంత్రంతో చల్లబరిచారు..

భానుడి మంటలు..వరుణుడి చల్లదనం!

రాజమహేంద్రవరం సిటీ,ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): వాతావరణం దోబూచులాడుతోంది.. పగలు ఎండ దంచేస్తోంది..రాత్రయ్యేసరికి వరుణుడు వచ్చేస్తున్నాడు..గత రెండు రోజులుగా ఇదే పరిస్థితి..ఉదయం నుంచి సాయంత్రం వరకూ జిల్లాలో ఎండలు చూస్తే మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు తారాస్థాయికి చేరుతున్నాయి.రాజమహేంద్రవరంలో మంగళవారం 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.గత పదిరోజులుగా 40 నుంచి 41 మధ్య ఉష్ణో గ్రతలు నమోదవుతున్నాయి.. భానుడి దెబ్బకు జనం బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. చల్లదనం కోసం ఎదురుచూస్తున్నారు. చాలా మంది ఉదయం నుంచి రాత్రి ఏసీ గదుల్లో సేదతీరుతున్నారు. అయితే గత రెండు రోజులుగా సాయంత్రం అయ్యే సరికి వరుణుడు చల్లబరిచేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం 6:30 గంటలకు ఆకాశం మేఘావృతమై నగరం చల్లబడింది.రాత్రి 7 గంటలకు వర్షం ప్రారంభమై సుమారు గంట పాటు కురిసింది. దీంతో నగరంలో ఉదయం నుంచి ఎండవేడిమితో విలవిల్లాడిన ప్రజలు వానతో సేదతీరారు. మెయిన్ రోడు, గోకవరం బస్టాండ్, కంబాలచెరువు, కోరుకొండ రోడ్డు, పేపరుమిల్లురోడ్డు, స్టేడియం రోడ్డు, కోటిపల్లి బస్టాండ్ తదితర ప్రాంతాల్లో వర్షపు నీరు పోటెత్తింది.బుధవారం ఎండతీవ్రత పెరుగుతుందని జనం భయపడే పరిస్థితి ఉంది.


మంగళవారం మధ్యాహ్నం ఎండకిలా...


మంగళవారం రాత్రి కుమ్మేస్తున్న వరుణుడు

గావు..కేక


ఇంత దారుణమా : గోమాత చాలా శుభ్రంగా ఉంటుంది.. ఒక్కసారి తొక్కినా.. తిన్నా మళ్లీ ముట్టదు.. శుచిగా ఉండాల్సిందే.. కాకినాడలో చూశారా.. గ్రౌండ్‌లో ఎండుగడ్డి పడేశారు.. అదే తొక్కి.. అదే తినాలి పాపం..

అంబా అన్నా.. ఆలకించరేమయ్యా!

గో..వ్యథ!

ఈ ఒక్క గోవు చాలు.. గోశాలల్లో గోవులు ఎలా ఉన్నాయో చెప్పడానికి.. ఈ గోవు ఎక్కడుందో తెలుసా.. రాజమహేంద్రవరం శ్రీగౌతమి గో సంరక్షణ కేంద్రం.. ఈ కేంద్రానికి రూ.1.20 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నాయి.. నెలకు సుమారు రూ.లక్ష ఆదాయం వస్తోంది. అదిగాక సుమారు 15 ఎకరాల భూమి కూడా ఉంది.. అయినా ఈ కేంద్రంలో గోవులు ఇలా బక్కచిక్కి ఉంటున్నాయి. ఈ సంరక్షణ కేంద్రానికి చేరువగానే ఉమ్మడి జిల్లా ఎండోమెంట్ అధికారి ఉన్నారు.. అయినా ఏ ఒక్కరూ అటువైపు కన్నెత్తి చూడరు.. గోవుల పేరు చెప్పి మేత మాత్రం మేసేసేవారు ఎక్కువయ్యారు.. ఇకనైనా అధికారులు గోశాలలపై దృష్టి సారించాల్సి ఉంది..

గోవులా.. జీవచ్ఛవాలా?

అంబా..అంబా అని పిలిచినా ఆలకించేవారే కరువవుతున్నారు.. ఆలయంలో గోవు కనిపిస్తే మొక్కుతారు.. అదే గోవు ఇంటికి వస్తే ఛీకొడతారు.. రోడ్డుపై బక్కచిక్కి కనిపిస్తున్నా ఏ ఒక్కరూ కన్నెత్తి చూడరు.. హైందవ ధర్మంలో గోవును సకల దేవతా స్వరూపంగా ఆరాధిస్తారు. గోమాత అంటారు. ఆవు పాలను అమ్మపాలతో సమానంగా భావిస్తారు.. అంతటి ప్రాధాన్యం గోవుకు ఇస్తారు.. అందుకే పూర్వం గోవులకు ఎక్కడికక్కడ గోశాలలు నిర్మించారు.. గోవులకు దానాలు చేశారు. ఎన్ని చట్టాలుంటే ఏం లాభం.. ఎన్ని ఆస్తులుంటే ఏం లాభం.. గోవు నేడు బక్కచిక్కిపోతోంది.. ఏ గోవు బతుకు చూసినా కన్నీటి వ్యథగా మారి.. చివరకు గోవధశాలలకు తరలిపోతోంది. ఇటీవల తిరుపతి దేవస్థానం గోశాలలో ఆవుల మృతి ఆరోపణల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో గోశాలల్లో గోవ్యథపై ప్రత్యేక కథనం..

పట్టని..ఆవేదన

- గోశాలల్లో సంరక్షణ వట్టిమాటే
- మేతా లేదు.. నీళ్లూ అరకొరే
- ఎండిన డొక్కలు.. బేలచూపులు
- గాలికొదిలేస్తున్న వైనం
- దాతల సహకారమూ 'మేతే'
- రాజమండ్రిలో ఆకలి అరుపులు
- కాకినాడలోనూ పస్తులే
- అంతర్వేదిలోనూ ఇంతే
- అన్నవరంలో చూస్తే చింతే
- కన్నెత్తి చూడని అధికారులు



నిర్జీవ కారుణ్యం!

రాజమండ్రిలో అవినీతి మేతలు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వ నియంత్రణలో ఉన్న జిల్లాలోనే పెద్దది రాజమహేంద్రవరం భాస్కర్‌నగర్ శివారు శ్రీగౌతమీ గోరక్షణ సంఘం. ఈ గోకులంలో ఉన్న 95 గోవులు దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. గోశాలలోని నాలుగు షెడ్ల లోనూ అపరిశుభ్రతకు కొదువలేదు. బిహారుకు చెందిన ఇద్దరు పనోళ్లు ఉన్నారు. కానీ ముగ్గురు నలుగురు రోజూ ఉంటారని లెక్కలు వల్లించడం గమనార్హం. అయినా పశువులు మాత్రం వ్యర్థాల్లోనే పొర్లాడుతున్నాయి. 1940లో శ్రీ కారుణ్యానంద స్వామీజీ ఆపన్నులను ఆదుకోవడానికి, గోవుల సంరక్షణకు శ్రీగౌతమీ జీవ కారుణ్య సంఘాన్ని స్థాపించారు. అప్పట్లోనే సంఘానికి మత్తె నారాయణమ్మ అనే దాత ఉదారంగా 15.40 ఎకరాలు ఇచ్చారు. 1972 నుంచి ఈ సంఘం ఎండోమెంట్ ఆధీనంలోకి వెళ్లింది. జీవ కారుణ్య సంఘం వృద్ధాశ్రమానికి మిగిలిన భూమిలో ఓ 4.43 ఎకరాలు గోశాలకు నామమాత్ర లీజుతో దాఖలు పడింది. సంఘం పేరున రూ.1.20 కోట్ల వరకూ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, గోరక్షణ పేటలోని షాపులు ఉన్నాయి. డిపాజిట్లపై వడ్డీ, షాపుల అద్దెల ద్వారా నెలకు రూ.1 లక్ష వరకూ ఆదాయం సమకూరుతోంది. అయినా గోశాలలోని గోవులు ఎండిన డొక్కలతో ఎవరు వెళ్లినా తమ జీవితాలు బాగుపడతాయేమోననే ఆత్రుతతో బేల చూపులు చూస్తున్నాయి. దూడలు దయనీయ స్థితిలో కనిపిస్తున్నాయి. రెండు ఎకరాల్లో పండించిన గడ్డి ఎవరు మేస్తున్నారో తెలియదు. ఈ గోశాలకు 2019కి ముందు టీడీపీ ప్రభుత్వం ఏడాదికి రూ.4 లక్షలు ఇవ్వాలంటూ వాడపల్లి దేవస్థానాన్ని ఆదేశించింది. అయితే తర్వాత వైసీపీ పాలన రావడంతో ఆ ఆదేశాలు కాగితాలకే పరిమితమయ్యాయి. మూలధనంపై వచ్చే వడ్డీనే గోశాల మనుగడకు ఆధారం. అయితే లెక్కా పత్రాలు పక్కాగా లేని పరిస్థితి. కొందరు దాతలు తాము చేసిన సహాయానికి ప్రత్యుపకారంగా గోశాల నుంచి ఉపకారం పొందడం కూడా ఆదాయానికి గండిగా మారింది. ఈ గోసంరక్షణ కేంద్రం చెంతనే జిల్లా ఎండోమెంట్ అధికారి, ప్రాంతీయ ఎండోమెంట్ జాయింట్ కమిషనర్ ఉన్నా ఇక్కడి పరిస్థితిలో పెద్దగా మార్పేమీ లేదు.

అన్నవరాన చింతేగా!

అన్నవరం : రత్నగిరిలోని అన్నవరం దేవస్థానం గోశాలలో గోవులన్నీ బక్కచిక్కి కనిపిస్తున్నాయి. గోసంరక్షణ ట్రస్టు నుంచే కాకుండా వీటి సంరక్షణకు దేవస్థానం ప్రధాన అకౌంట్ నుంచి నిధులు కేటాయించాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు కానరావడం లేదు. గోశాలలో సుమారు 110 వరకు గోవులు ఉన్నాయి. ఆవులకు అందించే మేతను సెంట్రల్ స్టోర్స్ నుంచి గోశాలకు అందించి వాటికయ్యే వ్యయాన్ని గోసంరక్షణ ట్రస్ట్ నుంచి రికవరీ చేస్తున్నారు. రోజుకు సుమారు 30 లీటర్ల పాలను గోశాల నుంచి తీసుకెళ్తున్నా ఈ పాలకు మాత్రం దేవస్థానం ప్రధాన అకౌంట్ నిధుల నుంచి గోసంరక్షణ ట్రస్ట్‌కు జమచేయకపోవడం విశేషం. ఇక్కడ పచ్చగడ్డిని మరింత పెంచాల్సి ఉంది. దీనికోసం దేవస్థానం డిగ్రీ కళాశాల వెనక భాగంలో సుమారు 6 ఎకరాల్లో గోసంరక్షణకు పచ్చగడ్డి పెంచాలని ఇటీవల రత్నగిరికి విచ్చేసిన అటవీశాఖాధికారి నివేదించినా అదింకా కార్యరూపం దాల్చలేదు. గోశాలకు ఎవరైనా ఆవులు దానమిస్తే దాత నుంచి గోవుతోపాటుగా వాటి పోషణకు రూ.10,116 వసూలు చేస్తున్నారు. వీటి నుంచే ట్రస్ట్ నిధులు సమకూరుతున్నాయి. వీటిపై వచ్చే వడ్డీతో గోసంరక్షణ చేపడుతున్నారు. గోసంరక్షణపై దేవస్థానం ఉన్నతాధికారులు మరింత దృష్టిపెట్టాల్సిన ఆవశ్యకత ఉంది. గోరక్షణకు ఎన్ని చట్టాలు ఉన్నా నిరుపయోగమే.


అన్నవరంలో మేతకు కుమ్ములాటలే..



అంతర్వేదిలో ఆకలి కేకలు

అంతర్వేది: అంతర్వేదిలోని గోశాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. కనీసం గోవులకు కడుపు నిండా మేత లేని స్థితిలో అవి కొట్టుమిట్టాడుతున్నాయి.శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయం అధికారులే గోశాల నిర్వహణ పర్యవేక్షిస్తారు. గోవుల సంరక్షణకు ఒక అర్చకుడు, ఐదుగురు సిబ్బంది ఉన్నారు. గతంలో అంతర్వేది ఆలయానికి ఆనుకుని పచ్చగడ్డి, ఎండుగడ్డి తగిన మంచినీరు అందుబాటులో ఉండేది. ప్రస్తుతం అంతర్వేది పరిసర ప్రాంతాల్లో ఎటువంటి వ్యవసాయేతర భూములు సాగులో లేకపోవడం, పచ్చగడ్డి, ఎండుగడ్డి కొరత ఎక్కువగా ఉంది. దాతలు ముందుకొచ్చి ఎండుగడ్డి, దాణాను దానం చేయడంతో ఉన్న ఆవుల నిర్వహణ జరుగుతోంది. నెలకు రూ.లక్షా 50 వేలు ఖర్చుచేసి గోశాలను నిర్వహిస్తున్నామని ఆలయ అధికారులు చెబుతున్నా ఆ స్థాయిలో మాత్రం కనిపించడం లేదు. అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.


అంతర్వేదిలోనూ నకనకలే..


కాకినాడలో నిర్వహణకు ఐదుగురు ఉన్నా..ఏడాదికి రూ.36 లక్షలు ఖర్చు చేస్తున్నా ఇదీ దుస్థితి

కాకినాడలో కమిషనర్ చైర్మన్‌గా ఉన్నా ఇంతేగా!

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

నోరు లేని మూగజీవాలను పట్టించుకునే వారే కరువయ్యారు. కమిషనర్‌స్థాయి అధికారి చైర్మన్‌గా ఉన్న కాకినాడలో ఎస్‌పీసీఏ ఆధ్వర్యంలో నడుస్తోన్న గోసంరక్షణ కేంద్రంలో గోవులు అర్ధాకలితో అలమటిస్తూ..అవస్థలు పడుతున్నాయి. 2.7 ఎకరాల్లో ఉన్న కేంద్రంలో ప్రస్తుతం 215 వరకు గోవులు ఉన్నాయి. కబేళాలకు తరలిపోయే ఆవులను పట్టుకుని ఈ కేంద్రానికి తరలిస్తారు. ఈ కేంద్రం ప్రస్తుతం నగరపాలక సంస్థ అధికారుల అధీనంలో ఉంది. కాకినాడ మునిసిపల్ కమిషనర్ అడహక్ కమిటీ చైర్మన్‌గా ఉన్నారు. ఇద్దరు వర్కర్లు, ఒక వాచ్‌మన్, సూపర్‌వైజర్, వెటర్నరీ డాక్టర్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ గోశాల స్థలాన్ని ఆనుకుని షాపింగ్ కాంప్లెక్స్ ఉంది. వాటి అద్దెల ద్వారా వచ్చే ఆదాయాన్ని గోసంరక్షణ కేంద్రం నిర్వహణకు వినియోగిస్తుంటారు. వాస్తవానికి ప్రస్తుతం ఉన్న స్థలంలో 150 గోవులు ఉండాలి. కానీ అదనంగా మరో 70 పశువులను ఉంచారు. షెడ్లు అంతంతమాత్రంగానే ఉన్నాయి. అపరిశుభ్ర వాతావరణంలో గోవులు కాలం వెళ్లదీస్తున్నాయి. నగరపాలక అధికారులు వాటి సంరక్షణకు సిబ్బందినైతే ఉంచారే తప్ప వాటి నిర్వహణను గాలికొదిలేశారు. మంచినీటి తొట్టిల్లో నీళ్లు లేవు. గడ్డిని ఇష్టానుసారంగా నేలపై వేసేశారు. అసలే వేసవి కాలం.. గొంతెండుతున్న రోజులివి. ఈ సమయంలో వాటి గొంతులను తడిపే వారే కరువయ్యారు. గోవులకు ఏడాదికి రూ.36 లక్షలు ఖర్చు చేస్తున్నట్టు లెక్కల్లో చూపెడుతున్నారు.. అక్కడి పరిస్థితి చూస్తే మాత్రం అలా లేదు. 2017 ఆగస్టులో ఈ గోశాలలో అనారోగ్య సమస్యలతో 140 వరకు ఆవులు చనిపోయాయి. కానీ అప్పట్లో ఎఫ్ఐఆర్‌లో 20 ఆవులనే చూపించినట్టు సమాచారం. ప్రస్తుతం ఈ కేంద్రంలో అపరిశుభ్రత అలాగే ఉంది. కమిషనర్ చైర్మన్‌గా ఉన్నా నిర్వహణలో మార్పులేదు.

14 మంది కార్యదర్శులకు డీపీవో చార్జిమెమోలు

జీతాల వివరాలకు ఆదేశం

రాజమహేంద్రవరం రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా 14 పంచాయతీల్లో పరిమితికి మించి అడ్డగోలుగా సిబ్బందిని నియమించుకొని ఇష్టానుసారం జీతాలు చెల్లిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంచాయతీలకు సమకూరే ఆదాయంలో 50 శాతానికి మించి సిబ్బందికి జీతభత్యాలు చెల్లించాలి.ఈ నిబంధన అడ్డం పెట్టుకుని జీతాలు మించి చెల్లిస్తూ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. రాజానగరం మండలం మల్లంపూడిలో పంచాయతీకి వచ్చే ఆదాయంలో 53.80 శాతం, పుణ్యక్షేత్రంలో 52.70 శాతం చెల్లిస్తున్నారు. కడియం మండలం వీరవరంలో అత్యధికంగా 79.30 శాతం జీతాలకే వెచ్చిస్తున్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం వెంకటనగరం గ్రామంలో 77.18 శాతం జీతాలకు ఖర్చు చేస్తున్నారు.బిక్కవోలు మండలం పందలపాకలో 64.62 శాతం, రంగాపురంలో 55.36 శాతం చెల్లిస్తున్నారు. సీతానగరం మండలం పురుషోత్తపట్నంలో 60.06 శాతం,మునికూడలిలో 56.52 శాతం, సీతానగరంలో 52.49 శాతం చెల్లిస్తున్నారు. రంగంపేట మండలం ముకుందావరం గ్రామంలో 54.66 శాతం, పి.వీరంపాలెంలో 53.13 శాతం, దొడ్డిగుంటలో 50.02 శాతం, అనపర్తి మండలం దుప్పలపూడి గ్రామంలో 50.67 శాతం, పెరవలి మండలంలో 50.02 శాతం సిబ్బంది జీత భత్యాలకు ఖర్చు చేశారు. పంచాయతీరాజ్ జీవో ఎంఎస్ నెంబరు 57 ప్రకారం సమాధానం ఇవ్వాలంటూ డీపీవో శాంతామణి ఆయా పంచాయతీ కార్యదర్శులకు మెమోలు జారీ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

రెడ్‌క్రాస్ సొసైటీ కార్యకలాపాలు విస్తృత పరచాలి : కలెక్టర్

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): : జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలను మరింత విస్తృత పరచాలని కలెక్టర్ ప్రశాంతి సూచించారు.కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రెడ్‌క్రాస్ జిల్లా అధికారులు, సొసైటీ సభ్యులతో సమీక్షించారు. రెడ్‌క్రాస్ సొసైటి సభ్యత్వాల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు.వచ్చే నెల 8న రెడ్ క్రాస్ డేను పురస్కరించుకుని ఐ డొనేషన్ సెంటర్, రక్తదాన శిబిరాలు నిర్వహించాలన్నారు. ప్రతి నెల ఒక కార్యక్రమంలా సొసైటి కార్యకలాపాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.జిల్లా యూనిట్‌ను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో రెడ్ క్రాస్ ప్రత్యేక అధికారి ఎస్.సరళావందనం, జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతరామమూర్తి , డిఆర్‌డిఎ పిడి ఎస్‌విఎస్ మూర్తి,కలెక్టరేట్ ఏవో ఎండి ఆలీ, క్రియాశీలక సభ్యురాలు డాక్టర్ మహాలక్ష్మి, రెడ్‌క్రాస్ యాక్టివిస్ట్ పి రాంబాబు, డిప్యూటి తహిసిల్దార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

8 జిల్లాలో ఐదు చోట్ల సదరం శిబిరాలు
దివ్యాంగ పింఛన్లపై వెరిఫికేషన్

రాజమహేంద్రవరంలో వేగపరిమితి పెట్టండి

- హైవేపై లైటింగ్‌కు మూడు నెలలా?
- ఆందోళనకరంగా ప్రమాదాలు
- టోల్ ఏజెన్సీలపై దృష్టి పెట్టండి
- డీఎల్‌ఆర్‌ఎస్‌సీ సమీక్షలో కలెక్టర్


డీఎల్‌ఆర్‌ఎస్‌సీ సమీక్షలో కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 29 (ఆంధ్ర జ్యోతి) : జాతీయ రహదారిపై లైటింగ్ ఏర్పాటుకు మూడు నెలలు అవసరమా..వాటికి టెండర్లు పిలవాలా? అత్యవసర పనులకు ప్రత్యా మ్నాయ మార్గాలు అన్వేషించుకోలేరా? అంటూ కలెక్టర్ అధికారులపై మండిపడ్డారు.కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం జిల్లా స్థాయి రహదారి భద్రత సంఘం (డీఎల్‌ఆర్‌ఎస్‌సి) సమావేశంలో ఎస్పీ డి.నరసింహకిశోర్‌తో కలిసి పలు సూచనలు చేశారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి..మరణాలు ఎక్కువయ్యాయన్నారు. అధికారులు ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టి కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రమాదాల తీవ్రతను ఉన్నతాధికారులకు తెలియజేయడంతో పాటు ఇప్పటి వరకూ తీసుకున్న చర్యల నివేదిక (ఏటీఆర్) ఇవ్వాలన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఐరాడ్ యాప్‌పై సంబంధిత శాఖల అధికారులు అవగాహన పెంచుకోవాలని చెప్పారు. రాష్ట్ర రహదారుల టోల్ ధరలు జాతీయ రహదా రుల టోల్‌తో సమానంగా ఉన్నాయని, కానీ భద్రతా ప్రమాణాలు ఆ స్థాయిలో లేవన్నారు. రహదారి అభివృద్ధి సంస్థ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేయాలని,ఆదాయం మాత్రమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏజెన్సీలు సరైన ప్రమాణాలు పాటించకపోతే నోటీసులివ్వాలని ఆదేశించారు. అవసరమైతే కాంట్రాక్టర్లకు జరిమానా విధించాలన్నారు. రహదారి భద్రతా చర్యలు బాగా పెంచాలన్నారు. నగరంలో వేగపరిమితి పెట్టాలని,డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేయాలని,శిరస్త్రాణం(హెల్మెట్) లేని వారికి జరిమానాలు విధించాలని ఆదేశించారు.ఎస్పీ డి.నరసింహ కిశోర్ మాట్లాడుతూ మూడు నెలలో ప్రమాదాలు, మరణాలు రెట్టింపు అయ్యాయన్నారు. గామన్ బ్రిడ్జి నుంచి జీరో పాయింట్ వరకూ ప్రమాదాలు ఎక్కువ గా జరుగుతున్నాయన్నారు. జాతీయ రహదారిపై లైటింగ్ సమస్య ఉందని, రహదారుల పనులు చేపట్టినపుడు పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రవాణా, పోలీసు, ఇతర సమన్వయ శాఖల అధికారులతో మల్టీ డిసిప్లినరీ బృందాలు ఏర్పడి సంయుక్తంగా తనిఖీలు చేయాలన్నారు. నగరం పరిధిలో హెల్మెట్ ధరించనవసరం లేదనే అపోహ ఉందని.. ఎక్కడైనా ఎవరైనా సరే హెల్మెట్ ధరించాల్సిందేనన్నారు. సమావేశంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ బి.వి.రెడ్డి, పలు శాఖల అధికారులు, ఎన్‌హెచ్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

అయ్యో పాపం మూగజీవం!

యథేచ్ఛగా గోవుల అక్రమ రవాణా



అయ్యో పాపం మూగజీవాలు.. యథేచ్ఛగా తరలిస్తున్నా పట్టించుకునే వారే కానరావడం లేదు.. అడపాదడపా పట్టుకుంటారు.. గోశాలలకు తరలించి వదిలేస్తారు.. మళ్లీ అవే గోవులను తరలించుకుపోతున్నారు.. పట్టుకుంటే ఉప యోగం ఏముంది.. ఇక్కడ పట్టుకుం టారు..గోశాలలో వదిలేస్తారంతే.. ప్రస్తుతం గోవుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగు తోంది.. ఎక్కడైనా పోలీస్ ఎదురైనా రూ.100.. రూ.200లు ఇస్తుంటే వదిలేస్తున్నారు.. కనీసం అయ్యోపాపం అనే ఊసేలేదు.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పశువుల సంతలు నిర్వహించే ప్రాంతాల నుంచి గోవులు ఎక్కువగా గోశాలలకు తరలిపోతున్నట్టు సమాచారం. తూర్పుగోదావరి జిల్లాలో అయితే గోకవరంలో పెద్ద పశువుల సంత జరుగుతుంది. ప్రతి వారం ఇక్కడ నుంచి అక్రమ రవాణా సాగుతున్నట్టు సమాచారం. అంతే కాకుండా అంబేడ్కర్ కోనసీమ జిల్లా ద్వారపూడి, ఆలమూరు తదితర ప్రాంతాల్లో పశువుల సంతలు జరుగుతున్నాయి. ఆ సంతల సాక్షిగా ఈ అక్రమ వ్యాపారం సాగుతోంది..అధికారులకు అంతా తెలిసినా చూసీ చూడనట్టు వదిలేస్తున్నారు.. గోవులను కుక్కికుక్కి తరలించేస్తున్నారు. గత నెల 17వ తేదీన రంగంపేటలో పోలీసులు ఒక ఐషర్ వ్యాన్ తనిఖీ చేయగా అందులో గోవులను ఇలా కుక్కేసి తరలించేస్తున్నారు. అయ్యా ఉన్నతాధికారులు గోవుల అక్రమరవాణాపై దృష్టి పెట్టండి.. గోవధ శాలలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయండి.. మూగజీవాలను కాపాడండి. - రంగంపేట



అది గది గో

శ్రీకాకుళానికి చెందిన వెంకటేష్, సుధాకర్, రామారావు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. మరో ఇద్దరితో కలిసి ఓ రూమ్ అద్దెకు తీసుకుని ఉంటున్నారు. ఇప్పటికే ఓ ఇనిస్టిట్యూట్‌లో ఆరు నెలల పాటు ఆల్ కాంపిటేటివ్ శిక్షణ పూర్తి చేసుకున్నారు. వారు ఉంటున్న రూమ్.. ఐదుగురూ చదువుకోవడానికి వీలుగా లేదు. దీంతో వెంకటేష్, సుధాకర్ వేరే రూమ్ కోసం అన్వేషణ ప్రారంభించారు. వారికి భానుగుడి కోకిల సెంటర్లో ఓ భవంతి ఎదుట స్టడీ రూమ్ అనే బోర్డు కనిపించింది. ఆ లోపలికి వెళ్లి చూసేసరికి అక్కడి వాతావరణం తెగ నచ్చేసింది. చల్లని గదుల్లో.. వేర్వేరు క్యాబిన్ల మధ్య చక్కని ఏకాగ్రతతో చదువుకుంటున్న పలువురిని చూసి ఆశ్చర్యపోయారు. "మనం కూడా ఇక్కడికి వచ్చేద్దాం అని అనుకున్న వారిద్దరూ.. వెంటనే చేరిపోయారు."



కాకినాడలోని ఓ స్టడీ రూమ్‌లో చదువుకుంటున్న యువత



కాకినాడ డెయిరీ ఫారానికి చెందిన మోజెస్ కూడా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. ఇంటి దగ్గర స్థిరంగా ఉండి చదవడానికి వీలుపడట్లేదు. చదువుదామని పుస్తకం తీసేసరికి ఇంట్లో వాళ్లు ఏదో ఒక పని చెప్పడం, వాటిపై బయటకు వెళ్లడం జరుగుతోంది. ఇక లాభం లేదనుకున్న మోజె స్ స్టడీ రూమ్‌లో ఓ క్యాబిన్ తీసుకున్నాడు. ఉదయం తొమ్మిది గంటలకు అక్కడికి రావడం.. చదువుకోవడం తిరిగి సాయంత్రం ఆరు గంటలకు ఇంటికి వెళ్లడం.. ఇదే అతడి దినచర్య.

వీరే కాదు.. ఇలాంటి వారెందరో ప్రస్తుతం స్టడీ రూమ్‌లనే ఆశ్రయిస్తున్నారు.



- పోటీ పరీక్షల అభ్యర్థులకు ప్రత్యేక స్టడీ రూమ్స్
- కాకినాడ, రాజమహేంద్రవరంల్లో కొత్త కల్చర్

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొలువుల జాతర మొదలైంది. ఇప్పటికే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యోగాలను భర్తీ చేసే అవకాశం ఉండడంతో నిరుద్యోగులు పోటీ పరీక్షలకు పెద్ద ఎత్తున సిద్ధమవుతున్నారు. ప్రస్తుత పోటీ యుగంలో ఉద్యోగం పొందాలంటే.. ఆయా సబ్జెక్టుల్లో నిష్ణాతులుగా తయారుకావాలి. అలా కావాలంటే ఏకాగ్రతతో చదవాలి. చదువుకునే వాతావరణం ప్రశాంతంగా ఉండాలి. సందేహాలు వస్తే తీర్చే వెసులుబాటు ఉండాలి. ఇంటర్నెట్ సౌకర్యం ఉండాలి. ఇలాంటి వారందరి అవసరాలు తీరుస్తున్నాయి రీడింగ్, స్టడీ రూమ్‌లు.

ఇటీవలి కాలంలో కాకినాడ, రాజమహేంద్రవరం వంటి ప్రధాన నగరాల్లో ఇలాంటివి అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వ కొలువు ఒక్కటే కాదు.. యూనివర్సిటీల్లో, విదేశాల్లో సీటు సంపాదించాలనే లక్ష్యంతో ఉన్న వారు సైతం ఈ నగరాలకు వచ్చి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. వసతిగృహాల్లోనో, గదులు అద్దెకు తీసుకుని ఉంటున్న వీరిలో పలువురు రీడింగ్, స్టడీ రూమ్‌లవైపు మొగ్గుచూపుతున్నారు

ఐదేళ్ల క్రితమే ఆరంభం...

కాకినాడ నగరంలో ఈ రీడింగ్ రూమ్ సంస్కృతి సుమారు ఐదేళ్ల క్రితమే ప్రారంభమైంది. అప్పట్లో ఒకటో, రెండో మాత్రమే ఉండేవి. ప్రస్తుతం వాటి సంఖ్య సుమారు 50కి పెరిగింది. ముఖ్యంగా శ్రీనగర్, విద్యుత్‌నగర్, కరణంగారి సెంటర్ తదితరచోట్ల ఈ రీడింగ్ రూమ్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఇక్కడ ప్రతి అభ్యర్థికీ ప్రత్యేక క్యాబిన్, ఏసీ, మినరల్ వాటర్, ఉచిత వైఫై, మొబైల్ చార్జింగ్ పాయింట్, న్యూస్ పేపర్స్, వాహన పార్కింగ్, పుస్తకాలు, ల్యాప్‌టాప్‌లు వంటి ఇతర వస్తువులు భద్రపరచుకునేందుకు ప్రత్యేక లాకర్లు, వాష్‌రూమ్స్.. ఇలా అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నారు. సీజన్‌ను బట్టి అద్దె వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం ఏసీ క్యాబిన్.. నెలకు రూ.1,500 వరకు, నాన్ ఏసీ రూ. 1,000 నుంచి రూ.1,200 వరకు అద్దెలు ఉన్నాయి. ఉదయం ఆరు నుంచి రాత్రి పదకొండు గంటల వరకు ఇవి తెరిచి ఉంటాయి. రాజమహేంద్రవరంలోనూ ఈ తరహా స్టడీ, రీడింగ్ రూమ్‌లు పదుల సంఖ్యలో ఉన్నాయి.

ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా ఏర్పాట్లు



మా అబ్బాయి హైదరాబాద్‌లో చదువుకునే సమయంలో ఈ రీడింగ్ రూములను వినియోగించుకునేవాడు. వాటిని చూసి కాకినాడలో ఏర్పాటుచేశాడు. కాకినాడలో మాదే ఫస్టు రీడింగ్ రూమ్.. వాటికి డిమాండ్ పెరగడం, చాలా మంది ఆసక్తి చూపుతుండడంతో ప్రస్తుతం అనేకచోట్ల అందుబాటులోకి వచ్చాయి. ఒకేసారి 50 మంది సాధన చేసుకునేలా 50 క్యాబిన్లు ఏర్పాటు చేశాం. వారికి అనేకానేక సౌకర్యాలతో పాటు ఏకాగ్రతతో చదువుకునే వాతావరణం కల్పిస్తున్నాం. ఇక్కడ కూర్చుని చదువుకోవడమే కాదు.. ఏవైనా సందేహాలుంటే పక్క వాళ్లతోనూ పంచుకుంటూ ఉంటారు.

ఫణిశేఖర్, స్టడీ రూమ్ నిర్వాహకుడు, కాకినాడ

ఎంతసేపైనా చదువుకోవచ్చు



నేను పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాను. ఇంటి దగ్గర చదువుకుందామంటే కుదరట్లేదు. ఏకాగ్రత కోసం స్టడీ రూమ్‌ను ఆశ్రయించాను. ఇక్కడ చదువుకోవడానికి వాతావరణం బాగుంది. మన పుస్తకాలను మనమే తీసుకువెళ్లి ఎంతసేపైనా చదువుకోవచ్చు. పలు ఉద్యోగాలకు సాధన చేసే అభ్యర్థులు ఉండడం వల్ల ఇక్కడ వారి సలహాలు, సూచనలు తీసుకునే అవకాశం ఉంది.

రవికిరణ్, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థి, కాకినాడ



బోట్ల ర్యాలీలో పాల్గొన్న యజమానులు, మత్స్యకారులు

థాంక్యూ సీఎం

వేట నిషేధ పరిహారం పెంపుపై మత్స్యకారుల హర్షాతిరేకాలు

ఏటిమొగ నుంచి జగన్నాథపురం పాత వంతెన వరకు 200 బోట్లతో ర్యాలీ

మత్స్యకారులకు అండగా ఉంటాం: కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ సిటీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం మత్స్యకారులకు పరిహారం ఇవ్వకుండా మాయమాటలతో మోసం చేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. వేట విరామ సమయంలో మత్స్యకారులకు అందించే వేట నిషేధ పరిహారాన్ని రూ.10వేల నుంచి రూ.20 వేలకు పెంచి అందించడంపై బోట్ల యజమానులు, మత్స్యకార లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కొండబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పుటేరులో బోట్ల ర్యాలీ నిర్వహించారు. ఏటిమొగ రేవులోని బోటు ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద నుంచి జగన్నాథపురం పాత వంతెన వరకు సుమారు 200 బోట్లతో ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సేవలో... థాంక్యూ సీఎం అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ మత్స్యకారుల జీవనోపాధికి కూటమి ప్రభుత్వం భరోసా ఇచ్చిందన్నారు. కాకినాడ నగరంలో 390కి పైగా బోట్లు ఉన్నాయని, వాటిపై సుమారు 4వేల మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. ఇప్పటికే లబ్ధిదారుల ఖాతాల్లో పరిహారం నగదు జమ అయ్యిందన్నారు. అర్హులందరికీ మత్స్యకార భరోసా అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లకు మత్స్యకారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బోట్ల యజమానులు, లబ్ధిదారులు ఉప్పుటేరు వంతెన మీద నుంచి ఎమ్మెల్యే కొండబాబుపై పూల వర్షం కురిపించారు. చంద్రబాబునాయుడు ఫ్లెక్సీలు, టీడీపీ జెండాలను బోట్లకు కట్టి పసుపుమయం చేశారు. కార్యక్రమంలో కాకినాడ బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సంగాని నాగేశ్వరరావు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పంతాడి రాజు, ఉమ్మడి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు బలసాడి రంగారావు, టీడీపీ నగర అధ్యక్ష, కార్యదర్శులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వొమ్మి బాలాజీ, బోటు ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మల్లాడి రాజు, కోశాధికారి చింతా పేర్రాజు, బోట్ల యజమానులు నాటి బాబులు, పాలెపు ధర్మారావు, పినపోతు రాము, వోలేటి పాండురంగడు, పినపోతు జీవరత్నం, అంకే నూకరాజు, చోడిపల్లి సతీష్, మూగు రాజు, ఎరిపిల్లి రాము, మేరుగు రాజన్న తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కొండబాబుపై పువ్వులు జల్లుతున్న మత్స్యకారులు

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత నిర్బంధ

ప్రవేశాల షెడ్యూల్ మార్పు

రంగంపేట, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ఆర్టీఈ కింద ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత నిర్బంధ ప్రవేశాల షెడ్యూల్ మార్పు జరిగిందని ఎంఈవో కె.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. పేద విద్యార్థులకు 25శాతం ఉచితంగా సీట్ల కేటాయింపు మే 2నుంచి 19వరకు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు కేటాయించి 25శాతం ఉచిత ప్రవేశాలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఏప్రిల్ 28 నుంచి జరగాల్సిన దరఖాస్తుల స్వీకరణ కొన్ని అనివార్య కారణాల వల్ల మే 2నుంచి మే 19వరకు మార్పు చేసినట్టు సమగ్రశిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల డేటా ప్రకారం మే 20నుంచి మే 24వరకు విద్యార్థుల ప్రవేశానికి అర్హతలు నిర్ణయిస్తారు. లాటరీ విధానంలో మొదటి విడత ఫలితాలను మే 29న విడుదల చేసి సీట్లు సాధించిన విద్యార్థుల ప్రవేశాల నిర్ధారణ జూన్ 8న ఖరారు చేస్తారన్నారు. రెండో విడత ఫలితాలను జూన్ 11న విడుదల చేసి, సీట్లు సాధించిన విద్యార్థుల ప్రవేశాల నిర్ధారణ జూన్ 18న ఖరారు చేస్తారన్నారు. అర్హులైన విద్యార్థులు ప్రాథమిక వివరాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు టోల్‌ఫ్రీ నెంబర్ 1800 4258599ను సంప్రదించవచ్చునని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

వాడపల్లి వెంకన్న దర్శనానికి స్లాట్ విధానం



ఆత్రేయపురం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతి శనివారం దర్శనాలు చేసుకునే భక్తులకు స్లాట్ విధానం అమలు చేస్తున్నట్టు ఆలయ ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు పేర్కొన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి ప్రతి శనివారం 50వేలు పైబడి భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు. ప్రతి భక్తుడికి స్వామివారిని దర్శనం కలిగేలా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచనల మేరకు స్లాట్ విధానం అమలు చేస్తున్నట్టు తెలిపారు. వీఐపీ దర్శన సిఫార్సు లేఖలపై వచ్చే భక్తులకు ఉదయం 7నుంచి 8గంటల వరకూ, మధ్యాహ్నం 3గంటల నుంచి 4గంటల వరకూ మాత్రమే సిఫార్సు లేఖల దర్శనానికి అనుమతి ఇస్తున్నట్టు తెలిపారు. చంటిబిడ్డ తల్లులకు, దివ్యాంగులకు, వారికి తోడుగా వచ్చే ఒకరికి ఉదయం 11గంటల నుంచి 12గంటలకు ఉచిత దర్శనం కల్పిస్తున్నామన్నారు. కేవలం భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని స్లాట్ విధానం అమలు చేస్తున్నట్టు ఆలయ ఉపకమిషనరు సూర్యచక్రధరరావు పేర్కొన్నారు.

కంచి పీఠం ఉత్తరాధికారిగా గణేశశర్మ

నేడు బాధ్యతల స్వీకరణ



తల్లిదండ్రులతో గణేశశర్మ

అన్నవరం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): తమిళనాడు రాష్ట్రంలోని కాంచీపురంలో సుప్రసిద్ధ కంచి కామకోటి పీఠానికి ఉత్తరాధికారిగా నియమితులైన కాకినాడ జిల్లా అన్నవరం రుగ్వేద పండితుడు దుడ్డు సత్య వెంకటసూర్య సుబ్రహ్మణ్య గణేశ శర్మ ద్రావిడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈనెల 25న కంచి పీఠం శ్రీకార్యం మేనేజర్ విశ్వనాథశాస్త్రి అధికారికంగా ప్రకటించగా 26 నుంచి కంచిపీఠంలో గణేశశర్మ సన్యాసదీక్ష కార్యక్రమాలు ప్రారంభించారు. బుధవారం ప్రస్తుత పీఠాధిపతి శ్రీశంకర విజయేంద్ర సరస్వతీ స్వామీజీ పీఠం బాధ్యతలు అప్పగించనున్నారు. అన్నవరం పండితుడికి అరుదైన గుర్తింపు లభించడంతో గ్రామంలో పురోహితులు, అర్చకులు ప్రత్యేక సంబరాలకు సిద్ధమవుతున్నారు.

అన్నవరం దేవస్థానంతో అనుబంధం

కంచిపీఠంతో అన్నవరం ఆలయానికి విడదీయరాని అనుబంధం ఉంది. ఆలయంలో వైదిక కార్యక్రమాలకు కంచి పీఠాధిపతుల సలహాలు, సూచనలు తీసుకుంటుంటారు. సత్యదేవుడి నూతన ఆలయ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమం 2013లో అప్పటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి స్వామిజీ చేతులమీదుగా జరిగింది. గణేశశర్మ సన్యాస దీక్షా కార్యక్రమానికి అన్నవరం దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావుతో పాటు కుటుంబీకులు, పలువురు పండితులు కంచి వెళ్లారు.

పద్మశ్రీ అందుకోవడం ఆనందంగా ఉంది

బుర్రకథ కళాకారుడు మిరియాల అప్పారావు కుటుంబ సభ్యులు




పద్మశ్రీ అవార్డు అందుకుంటున్న బుర్రకథ కళాకారుడు అప్పారావు కుమార్తె శ్రీదేవి

రావులపాలెం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): బుర్రకథ కళారంగాన్ని ముందుకు తీసుకువెళ్తూ ఎన్నో స్టేజీ ప్రదర్శనలు చేసిన దివంగత మిరియాల అప్పారావుకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించి అందజేయడం ఆనందకరంగా ఉందని మిరియాల అప్పారావు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మిరియాల అప్పారావు కుమార్తె యడ్లవల్లి శ్రీదేవి పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. దీంతో రావులపాలెంలో వారి కుటుంబ సభ్యులు ఆనందంగా వ్యక్తంచేశారు. అప్పారావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణతో పాటు పలువురు నాయకులు అభినందించారు.

వేర్వేరు చోట్ల చోరీలు

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలో వేర్వురు చోట్ల రెండు దొంగతనాలు జరిగాయని పోలీసులు తెలిపారు. ధర్మవరానికి చెందిన టి.తమ్మారావు తన భార్య, బంధువులు ఇద్దరితో కలిసి సొంత పనులు నిమిత్తం మంగళవారం కారులో రాజమహేంద్రవరం వచ్చారు. స్థానిక కటారీనగర్‌లోని కృష్ణకళ్యాణ్ రెస్టారెంట్ వద్ద కారు పార్కు చేస్తుండగా వాలెట్స్ వచ్చి కారును తాము పార్కు చేస్తామనడంతో తమ్మారావు వారి కుటుంబ సభ్యులతో కలిసి రెస్టారెంట్‌లోకి వెళ్లి భోజనాలు చేసి గంట తర్వాత బయటకు వచ్చారు. కారును తీసుకున్నారు. అయితే తమ్మారావు భార్య.. 3 కాసుల బంగారు వస్తువులు బ్యాగులో పెట్టి కారులో వదిలేసింది. ఆ వస్తువులు కనిపించలేదు. దీంతో తమ్మారావు ప్రకాష్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే స్థానిక ఆల్‌కట్ తోటకు చెందిన డి.రఘుశ్యామ్ ఈనెల 25న కుటుంబంతో కలిసి విశాఖపట్నంలోని తమ బంధువుల ఇంటికి వెళ్లి మంగళవారం తిరిగి వచ్చాడు. ఇంటి తలుపులు తీసి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా బీరువాలో పెట్టిన 21గ్రాము బంగారు వస్తువులు కనిపించలేదు. దీంతో అతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొమ్మలు నరికేసినా..



అయినవిల్లి మండలం విలస పంచాయతీ పరిధిలోని లెప్రసీ ఆసుపత్రి ఆవరణలో ఉన్న మామిడిచెట్టు కొమ్మలు నరికేసినప్పటికీ బంగినపల్లి మామిడికాయలు చెట్టు పైవరకు విరగకాయడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

-అమలాపురం (ఆంధ్రజ్యోతి)

అప్పన్న చందనోత్సవానికి

అన్నవరం ఉద్యోగులు

ప్రత్యేక విధుల కేటాయింపు

అన్నవరం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా బుధవారం సింహాచలంలో జరిగే అప్పన్న చందనోత్సవానికి అన్నవరం దేవస్థానానికి చెందిన సుమారు 40మంది ఉద్యోగులకు దేవదాయ కమిషనర్ రామచంద్రమోహన్ ప్రత్యేక విధులు కేటాయించారు. దాంతో వారందరూ మంగళవారం సింహాచలం వెళ్లారు.

రెండు రోజులు నరకయాతన



ఊబిలో కూరుకుపోయిన ఆవును రక్షిస్తున్న యువకులు



ఊబి నుంచి బయట పడిన ఆవు

అంతర్వేదిలో ఊబిలో చిక్కుకున్న ఆవు

సురక్షితంగా బయటకు తీసిన యువకులు

అంతర్వేది, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి మండలం అంతర్వేది దేవస్థానం గ్రామ పరిధిలో చెరువుల వద్ద ఖాళీ ప్రదేశంలో ఉన్న ఊబి మట్టిలో ఆవు చిక్కుకుంది. రెండు రోజుల పాటు ఊబిలోనే కొట్టుమిట్టాడుతుండడంతో స్థానికంగా చూసిన యువకులు ఆవును ఊబిలో నుంచి బయటకు తీశారు. సురక్షితంగా ఆవును కొబ్బరి బొందల సాయంతో బయటికి తీసి ప్రాణాలు కాపాడారు. బయటకు తీసుకు వచ్చిన ఆవును శుభ్రంగా కడిగి మంచినీళ్లు పెట్టి కొబ్బరితోటలో వదిలేశారని విశ్వహిందూ మహాసంఘ్ సభ్యులు గునిశెట్టి సత్యనారాయణ చూసి గునిశెట్టి రమేష్, గునిశెట్టి సాయి, గునిశెట్టి బాలు, గునిశెట్టి వాసు, పోలిశెట్టి గంగాశ్రీగిరిబాబు సాయంతో గోవును రక్షించినట్టు తెలిపారు.



కర్మయోగి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, మాజీ మంత్రి పళ్లంరాజు

పుస్తక పఠనంతోనే ఉన్నత స్థానం

'కర్మయోగి' పుస్తకావిష్కరణ సభలో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్

జేఎన్టీయూకే, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): పుస్తక పఠనంతోనే ఉన్నత స్థానంలోకి వెళ్లవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. జేఎన్టీయూ అలూమ్ని ఆడిటోరియంలో 1962 బ్యాచ్ సీనియర్ విశ్రాంత ఐఏఎస్ అధికారి, కైట్ విద్యా సంస్థల గౌరవాధ్యక్షుడు ఎం.గోపాలకృష్ణనాయుడు రచించిన 'కర్మయోగి' పుస్తకావిష్కరణ మంగళవారం సాయంత్రం జరిగింది. ప్రత్యేక అతిథిగా కలెక్టర్ షాన్‌మోహన్, అతిథులుగా కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పళ్లంరాజు, మేజర్ జనరల్ ప్రసాద్, ప్రొఫెసర్ మురళీకృష్ణ, కైట్ విద్యా సంస్థల చైర్మన్ పోతుల విశ్వం, డైరెక్టర్ ఐశ్వర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐఏఎస్, ఐపీఎస్, గ్రూప్స్ పరీక్షలు రాయాలంటే... ప్రతి పుస్తకం భవిష్యత్తును సూచిస్తుందన్నారు. మాజీ మంత్రి పళ్లంరాజు మాట్లాడుతూ కాకినాడలో గోదావరి ఎరువుల కర్మాగారం నిర్మాణంలో గోపాలకృష్ణ కీలక పాత్ర పోషించారన్నారు. ప్రొఫెసర్ మురళీకృష్ణ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. విశ్వం మాట్లాడుతూ తనకు చిన్నతనం నుంచీ గోపాలకృష్ణతో పరిచయం ఉందని, తన ఎదుగుదలకు ఆయనే కారణమన్నారు. రచయిత గోపాలకృష్ణ మాట్లాడుతూ... తన జీవితంలో జరిగిన సంఘటనలను ఈ పుస్తకంలో పొందుపరిచానన్నారు. దీనిని చదవడం వల్ల విద్యార్థులకు తల్లిదండ్రులను ఎలా గౌరవించాలి, సమాజంలో అందరి వద్ద ఏ విధంగా గౌరవం పొందాలో తెలుస్తుందన్నారు. అనంతరం గోపాలకృష్ణ-సుజాత దంపతులను అతిథులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జీఎఫ్‌సీఎల్ విశ్రాంత ఉద్యోగులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సరస్వతి నదీ పుష్కరాలకు ఆర్టీసీ స్పెషల్ బస్సులు

కార్పొరేషన్ (కాకినాడ), ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): సరస్వతి నదీ పుష్కరాలకు కాకినాడ జిల్లా నుంచి ఆర్టీసీ స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసినట్టు జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. కాకినాడ, ఏలేశ్వరం, తుని డిపోల నుంచి 'సరస్వతీధామం-పుష్కర యాత్ర' పేరిట సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్ నాన్ ఏసీ స్లీపర్ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఇవి మే 15వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు బయల్దేరి తొలుత కాళేశ్వరం వెళ్తాయి. అక్కడ పుణ్యస్నానాల అనంతరం మహాకాళేశ్వరుని దర్శనం, రామప్ప దేవాలయం, వరంగల్ వేయి స్తంభాల మండపం, భద్రకాళి దర్శనం, ధర్మపురిలో స్నానాలు, లక్ష్మీనరసింహస్వామి దర్శనం, కొండగట్టు ఆంజనేయస్వామి, వేములవాడ రాజరాజేశ్వరిదేవి దర్శనం అనంతరం మే 18వ తేదీ ఉదయం 8 గంటలకు గమ్యస్థానాలకు చేరతాయి.

సూపర్ లగ్జరీ బస్సు కాకినాడ, ఏలేశ్వరం డిపోల నుంచి రూ.2,550, తుని డిపో నుంచి రూ.2,700. స్టార్ లైనర్ బస్సు కాకినాడ నుంచి రూ.3,600.

రిజర్వేషన్ కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
కాకినాడ డిపో: 9959225564
7382910869, 7382910778
7382910658, 7382910596
ఏలేశ్వరం డిపో
9848977344, 9490741515
తుని డిపో
7382913016

బస్సుకు సరిపడా భక్తులు ఉంటే వారు కోరుకున్న చోట నుంచి కోరుకున్న క్షేత్రాలను కోరుకున్న తేదీల్లో దర్శించుకోవడానికి బస్సులు ఏర్పాటు చేస్తామని ప్రజా రవాణా అధికారి శ్రీనివాసరావు వివరించారు.

కత్తితో పొడిచి చంపేసి.. కారులో తెచ్చి పడేసి..!

- వీడిన చేబ్రోలు బైపాస్ హత్య కేసు మిస్టరీ
- మృతుడు అనకాపల్లి జిల్లా వాసిగా గుర్తింపు
- భార్య, ప్రియుడు, మరో వ్యక్తి కలిసి హతమార్చిన వైనం
- యలమంచిలిలో మృతుడి తల్లి ఫిర్యాదుతో వెలుగులోకి



చేబ్రోలు బైపాస్‌లో లభించిన మృతదేహం, లోవరాజు (ఫైల్)

గొల్లప్రోలు రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో సంచలనం కలిగించిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కేసులో మిస్టరీ వీడింది. మృతుడు అనకాపల్లి జిల్లా వాసిగా.. అతడిని భార్య, ప్రియుడు, మరో వ్యక్తి కలిసి ఇంటి వద్ద హతమార్చి చేబ్రోలు బైపాస్‌లో పడవేసినట్టు విచారణలో పోలీసులు గుర్తించారు. మృతుడి తల్లి ఫిర్యాదుతో ఈ వ్యవహారమంతా వెలుగులోకి వచ్చింది. 2 నెలల తర్వాత కేసు దర్యాప్తు కొలిక్కివచ్చింది. కేసును గొల్లప్రోలు పోలీసుస్టేషన్ నుంచి యలమంచిలి పోలీసుస్టేషన్‌కు బదిలీ చేయనున్నట్టు సమాచారం.

అసలేం జరిగిందంటే..?

కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు బైపాస్‌లో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఇంటి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం మార్చి 3న లభ్యమైంది. ఈ ఘటన అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. మృతదేహంపై ఉన్న గాయాలు, పడి ఉన్న తీరు తదితర అంశాలను పరిశీలించిన పోలీసులు అతడిని హత్య చేసినట్టు గుర్తించారు. ఎస్పీ బిందుమాధవ్, ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన జరిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు పిఠాపురం సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ మృతుడి వివరాలు లభ్యం కాలేదు. సీసీ పుటేజీలు, అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, సెల్‌టవర్ సిగ్నల్స్ ఆధారంగా సీఐ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్ఐ రామకృష్ణ, పోలీసులతో కూడిన బృందం చేసిన విచారణలో ఎర్ర కారు, ఇతర ఇతర ఆధారాలు లభ్యమైనప్పటికీ వాటి ఆధారంగా కేసు ముందుకు వెళ్లలేదు. ఈలోగా సోమవారం సాయంత్రం యలమంచిలి పోలీసుస్టేషన్‌లో ఒక మిస్సింగ్ కేసు నమోదైంది. తన కుమారుడు తంగెళ్ల లోవరాజు ఫిబ్రవరి 28 నుంచి కనిపించట్లేదని అతడి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. విషయం తెలుసుకున్న సీఐ, ఎస్ఐ ఆ వివరాలు తెలుసుకుని దర్యాప్తు చేయడంతో మొత్తం వ్యవహారం బయటకు వచ్చింది. ఫిబ్రవరి 28నే లోవరాజును హత్య చేసి ఇక్కడకు తీసుకువచ్చి పడవేసినట్టు గుర్తించారు.

వివాహేతర సంబంధం బయటపడిందని..

పోలీసుల దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.... అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలం ధర్మవరం గ్రామానికి చెందిన తంగెళ్ల లోవరాజు (37), ఏలూరుకు చెందిన శ్యామలకు వివాహం జరగ్గా ఇద్దరు పిల్లలన్నారు. శ్యామలకు బావ వరుసైన మోహనకుమార్‌తో వివాహేతర సంబంధం ఉంది. దీనిని గుర్తించిన లోవరాజు మరోమారు కనిపిస్తే చంపేస్తానని ఇద్దరినీహెచ్చరించాడు. ఇది మనసులో ఉంచుకుని ఫిబ్రవరి 28న ఫార్మా కంపెనీలో పని చేసి రాత్రి ఇంటికి వచ్చి నిద్రపోయిన లోవరాజును శ్యామల, మోహనరావు కత్తితో పొడిచి చంపేశారు. వారికి మోహనకుమార్ వద్ద పనిచేసే గంగాధర్ సహకరించాడు. చనిపోయిన లోవరాజుని మోహనకుమార్ ఎర్ర కారులో తీసుకుని చేబ్రోలు బైపాస్ రోడ్డులోకి తీసుకువచ్చి అక్కడ పడవేశారు. ఏమీ తెలియనట్లు శ్యామల ఇంటికి వచ్చి ఉదయమే ఇల్లు కడుగుతుండగా లోవరాజు తల్లి కుమారుడి గురించి ఆరా తీసింది. అప్పుడే బయటకు వెళ్లినట్లు చెప్పడం, అదే సమయంలో రక్తపు మరకలు కనిపించడంతో ప్రశ్నించగా పిల్లి చనిపోయిందని శ్యామల తెలిపింది. అప్పటి నుంచి కుమారుడు ఇంటికి రాకపోవడం, కోడలి ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో లోవరాజు తల్లి సోమవారం యలమంచిలి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో గొల్లప్రోలు, యలమంచిలి పోలీసులు లోవరాజు భార్య శ్యామల, మోహనరావును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. తొలుత బుకాయించినప్పటికీ అన్ని ఆధారాలను పోలీసులు ముందుంచడంతో నేరం చేసినట్టు ఒప్పుకున్నారు. గంగాధర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ వ్యవహారంపై గొల్లప్రోలు పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును యలమంచిలి పోలీసుస్టేషన్‌కు బదిలీ చేయనున్నట్టు చెప్తున్నారు. కేసును దర్యాప్తు చేసి విచారణను కొలిక్కి తీసుకొచ్చిన సీఐ, ఎస్ఐ, విచారణ బృందంలోని ఇతరసభ్యుల్ని ఉన్నతాధికారులు అభినందించారు.

కామెర్ల మందు సృష్టికర్త సూర్యారావుకు
పద్మ అవార్డు అందించేలా కృషి

కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ


వెల్లలో ఎన్జీవో సైట్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, మంత్రి సుభాష్

ద్రాక్షారామ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ప్రాణాంతక కామెర్ల వ్యాధికి వందేళ్ల క్రితం ప్రకృతి వైద్యం ద్వారా మందును సృష్టించి లక్షలాది మంది ప్రాణాలను కాపాడిన దివంగత గుండుబోగుల సూర్యారావుకు పద్మ అవార్డు అందించడానికి కృషి చేస్తానని, కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం వెల్లలో కామెర్ల మందు పంపిణీకి వందేళ్లు పూర్తయిన సందర్భంగా గుండుబోగుల సూర్యారావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ కామెర్ల వ్యాధికి ఇంగ్లీషు మందు అందుబాటులో లేని కాలంలో వెల్ల మందు సంజీవనిగా నిలిచిందన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా సేవా భావంతో సూర్యారావు చేసిన సేవలతో వెల్ల మందు ద్వారా వెల్లకు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. వందేళ్ల క్రితం ప్రారంభించిన వెల్ల మందును సూర్యారావు వంశీకులు కొనసాగించడం అభినందనీయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ ప్రకృతి వైద్యం ద్వారా కామెర్లకు మందును పంపిణీ చేసి లక్షలాది మంది ప్రాణాలు కాపాడిన సూర్యారావుకు పద్మ అవార్డుకు ప్రభుత్వం పరిశీలన చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. దీనిపై కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ ప్రధానిగా మోదీ బాధ్యతలు స్వీకరించిన తరువాత కళాకారులు, ప్రకృతి వ్యవసాయం, ప్రాచీన కళలను కొనసాగిస్తున్న అనేకమందిని ఎంపిక చేసి పద్మ అవార్డులు అందించడం జరుగుతుందన్నారు. కామెర్ల మందు కనుగొని ప్రాణాలు కాపాడిన సూర్యారావు పద్మ అవార్డుకు పూర్తి అర్హులని, వందేళ్లుగా కామెర్ల వైద్యానికి అందిస్తున్న సేవలను ఫైల్ రూపంలో అందిస్తే ప్రధాని దృష్టికి తీసుకువెళ్తానన్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ వందేళ్ల క్రితం మందు పంపిణీ ప్రారంభించి నేటికీ పది రూపాయిలకే అందించడం అభినందనీయమని, ఈ సేవను మరో వందేళ్లు కొనసాగించాలని కోరారు. కామెర్ల వైద్య నిలయం వెబ్‌సైట్, డిజిటల్ సైట్, ఎన్జీవో సైట్‌లను శ్రీనివాసవర్మ, సుభాష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆవిష్కరించారు. సమావేశంలో మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, ఎంపీపీ అంబటి భవాని, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, చిక్కాల దొరబాబు, గుండుబోగుల సూర్యారావు మనుమలు, కుటుంబీకులు, గ్రామస్థులున్నారు.

ఐటీఐలలో ప్రవేశాలకు 24లోగా రిజిస్ట్రేషన్

అమలాపురం టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో 2025-26 సంవత్సరానికి ప్రవేశం కోసం ఆన్‌లైన్‌లో విద్యార్థులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా కన్వీనర్ ఎం.వేణుగోపాలవర్మ తెలిపారు. సంబంధిత వెబ్‌సైట్‌లో మే 24వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్ సెంటర్ నుంచి వివరాలు నమోదు చేయించుకుని పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఆయా అభ్యర్థులంతా సమీపంలోని ప్రభుత్వ ఐటీఐలలో ఏర్పాటు చేసిన వెరిఫికేషన్ కేంద్రానికి వెళ్లి అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆన్‌లైన్ నమోదు పత్రంతో హాజరుకావాలన్నారు. మే 26వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేయించుకుని అప్రూవల్ పొందాలన్నారు. అలా చేయనివారు కౌన్సిలింగ్‌కు అర్హులు కారన్నారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకునే సమయంలో సందేశాలు ఉంటే సెల్ 9701215511ను సంప్రదించాలని ఆయన కోరారు.

స్నేహితుడిని హత్య చేసిన నలుగురి అరెస్ట్


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌డీపీవో మనీష్ దేవరాజ్ పాటిల్

కాకినాడ క్రైం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): స్నేహితుడని చూడకుండా బండరాయితో మోది అత్యంత కిరాతకంగా హత్య చేసిన నలుగురు నిందితులను కాకినాడ టూటౌన్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. కాకినాడ ఎస్‌డీపీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్‌డీపీవో మనీష్ దేవరాజ్ పాటిల్ నిందితుల వివరాలను వెల్లడించారు. కాకినాడ సినిమా రోడ్డులోని స్టేట్‌బ్యాంకు వీధికి చెందిన మీసాల గౌతమ్‌ను (28) స్థానిక రేచర్లపేటలో అతడు ప్రేమించిన అమ్మాయి ఇంటి వద్ద అతడి స్నేహితులైన నలుగురు కాంక్రీట్ సిమెంట్ రాయితో ఈనెల 27న తలపై విచక్షణ రహితంగా మోది హతమార్చి పరారైన విషయం తెలిసిందే. అనంతరం ఎస్పీ జి.బిందుమాధవ్ ఆదేశాలతో ఎస్‌డీపీవో మనీష్ దేవరాజ్ పాటిల్ పర్యవేక్షణలో టూటౌన్ సీఐ మజ్జి అప్పలనాయుడు బృందంతో దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో స్థానిక సామర్లకోట రోడ్డులో ఉన్న కోటిపల్లి రైల్వేబ్రిడ్జి దగ్గరలో రైల్వే ట్రాక్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించారు. రేపర్లపేటకు చెందిన యాదాల దుర్గాప్రసాద్ (25), యాదాల నవీన్ కుమార్ (29), బ్యాంకుపేటకు చెందిన మహ్మద్ నందాని అలి యాస్ సన్ని (32), సాంబమూర్తినగర్‌కు చెందిన షేక్ ఇమ్రాన్‌లు(25)గా నిర్ధారించారు. మద్యం తాగడానికి డబ్బులివ్వలేదనే అక్కసుతో క్షణికావేశంలో స్నేహితుడు గౌతమ్‌ను హత్యచేసినట్టు నిందితులు విచారణలో తెలిపారని ఎస్‌డీపీవో చెప్పారు.

అడవిపాలెం పరిసరాల్లో దుప్పి సంచారం



మలికిపురం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): అడవిపాలెం పరిసర ప్రాంతాల్లో దుప్పి సంచరిస్తున్నట్టు స్థానికులు తెలిపారు. శంకరగుప్తం డ్రెయిన్ పరిసర ప్రాంతంలో మహిళలు దుప్పి సంచారాన్ని గమనించి స్థానికులు తెలిపినట్టు తెలిసింది. దుప్పిని కొందరు యువకులు వీడియోల్లో బంధించారు. అటవీశాఖ అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని కోరారు.

కారును ఢీకొన్న వ్యాన్

ఏడుగురు ప్రయాణికులు సురక్షితం


కారు చక్రం కింద హైవే సేఫ్టీ కోన్లు

గండేపల్లి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామ శివారులో మంగళవారం కారును వెనుక నుంచి వ్యాన్ ఢీకొన్న ఘటనలో కారులో ఏడుగురు ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాకుండా బయటపడడంతో ఊపిరి పీల్చుకున్నారు. మండలంలో తాళ్ళూరు గ్రామానికి చెందిన ఓబిన్ వీరభద్రరావు, వీరలక్ష్మి, వీరజ్యోతి, వంశీభార్గవ్, సాయి, మంగ, పలువురు కారులో తిరుపతి ప్రయాణమయ్యారు. మల్లేపల్లి గ్రామశివారు పెట్రోల్‌బంకు వచ్చేసరికి హైవేపై ఏర్పాటు చేసిన సెఫ్టీ కోన్లు గాలికి ఒక్కసారిగా ఎగిరిపడి హైవే మధ్యలో పడటంతో ముందువెళ్తున్న మోటార్‌సైకిల్ సడన్ బ్రేక్ వేయగా వెనుక వస్తున్న కారు వేగం తగ్గించారు. ఆ వెనుక వస్తున్న వ్యాన్ కారును ఢీ కొంది. కారులో ఇద్దరు పిల్లలతో కలిపి ఏడుగురు ఉన్నారు. వ్యాన్ స్లోగా రావడంతో పెనుప్రమాదం తప్పి ఎవరికీ ఎటువంటి గాయాలుకాకుండా బయటపడ్డారు.

పేకాడుతున్న పదిమంది అరెస్ట్

రాయవరం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా రాయవరం మోయినరోడ్డులో పేకాట స్థావరంపై మంగళవారం సాయంత్రం పోలీసులు దాడి చేసి 10 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్టు రాయవరం ఎస్ఐ డి.సురేష్‌బాబు తెలిపారు. టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ సమీపంలో పేకాట స్థావరంపై దాడిచేసి వివిధ ప్రాంతాలకు చెందిన 10 మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.20,750 నగదు, 10 సెల్‌ఫోన్లు, 2 మోటారు సైకిళ్లు, 2 రౌండ్ టేబుళ్లు, 15 కుర్చీలు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. 10 మందిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

ఆలయంలో ఆభరణాలు నొక్కి
తెల్లవారుజామున చిక్కి!

గొల్లప్రోలులో దొంగను పట్టుకుని పోలీసులకు అప్పగించిన స్థానికులు


శివాలయంలో చోరీ చేసిన బంగారు ఆభరణాలు


చోరీకి పాల్పడి పారిపోతుండగా స్థానికులు పట్టుకున్న వ్యక్తి

గొల్లప్రోలు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు శివాలయంలో వెండి ఆభరణాలు చోరీ చేసి పరారవుతున్న వ్యక్తిని స్థానికులు పట్టుకుని పోలీసులు పట్టుకున్నారు. ఉమారామలింగేశ్వరస్వామి దేవస్థానం (శివాలయం)లో కల్యాణోత్సవాలు సోమవారం రాత్రి ముగిశాయి. స్వామి, అమ్మవార్లను వెండి ఆభరణాలతో అలంకరించారు. ఈ విషయాన్ని రెండు, మూడు రోజులుగా గమనిస్తున్న గొల్లప్రోలు మండలం దుర్గాడకు చెందిన పసుపులేటి శివాజీ గోడ దూకి లోపలకు వెళ్లి గర్భ గుడి తాళాలు పగులకొట్టి లోపల స్వామి, అమ్మవార్లకు ఉన్న సుమారు రెండు కిలోల వెండి ఆభరణాలను అపహరించాడు. వాటిని తీసుకుని మంగళవారం తెల్లవారుజాము సమయంలో గోడ దూకి బయటకువచ్చాడు. అక్కడి నుంచి పారిపోదామని భావిస్తున్న సమయంలో అక్కడ ఉన్న స్థానికులు గుర్తించి నిలదీయడంతో వారితో గొడవకు దిగే ప్రయత్నంచేశాడు. వెంటనే పట్టుకుని అతడి వద్ద ఉన్న సంచీని తనిఖీ చేయగా వెండి ఆభరణాలు బయటపడ్డాయి. దీంతో అతడిని గొల్లప్రోలు పోలీసులకు అప్పగించారు. శివాజీ చోరీకి పాల్పడే సమయంలో కాళ్లు, చేతులకు సాక్సులు, గ్లౌజులు, ముఖానికి మాస్కు ధరించి ఉన్నట్టు చెప్తున్నారు. అతడు గతంలో కరోనా సమయంలో రెండు చోరీలకు పాల్పడినట్టు సమాచారం. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ నిర్వహించారు.

తమ్మవరంలో అక్రమ మస్తర్ల మాయాజాలం!

రూ.లక్షలు దుర్వినియోగం చేస్తున్న ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ స్థానంలో మేట్

సర్పవరం జంక్షన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తమ్మవరంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ స్థానంలో ఓ మేట్ అక్రమంగా మస్తర్లు వేసి లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కాకినాడ రూరల్ మండలం తమ్మవరం గ్రామంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్‌ని టెర్మినేట్ చేయడంతో ప్రత్యామ్నాయంగా జాబ్‌కార్డు కలిగిన వ్యక్తిని మేట్‌గా నియమించారు. పని చేసినట్టు ఓ మైనర్ బాలుడిని ఫొటో తీసి అప్‌లోడ్ చేయడం విశేషం. అలాగే సదరు మేట్ ఓ అధికారపార్టీకి చెందిన వ్యక్తి కావడంతో పనిలోకి రానివారికి, మామిడితాండ్ర ఇతర పనుల్లోకి వెళ్లినవారికి అక్రమంగా మస్తర్లు వేసి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తు న్నాడని ఆరోపణలు ఉన్నాయి. రాజకీయ పరపతితో అతనిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు ఉదాశీన వైఖరి ప్రదర్శిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ ఒక్క గ్రామంలోనే కాకుండా పలు గ్రామాల్లో దొంగ మస్తర్ల బాగోతం జరుగుతుందని, తమ్మవరం మేట్‌పై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ మస్తర్ల బాగోతంపై క్షేత్రస్థాయిలో పరిశీలించగా, ఆరుగురు పనిలోకి రాకుండా మస్తర్లు వేసినట్టు గుర్తించినట్టు ఏపీవో గణేష్ తెలిపారు. విచారణ నిర్వహించిన తర్వాత నివేదిక తయారు చేసి అధికారులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

బొద్దవరంలో గుర్రం పందాలు


పందాలను ప్రారంభిస్తున్న దృశ్యం

కోటనందూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కోటనందూరు మండలం బొద్దవరంలో గొంపమ్మతల్లి జాతర సందర్భంగా రైతుసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గుర్రం పందాలను తుని మార్కెట్‌యార్డు చైర్మెన్ అంకంరెడ్డి రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. పందాల్లో ప్రథమస్థానంలో అనకాపల్లి జిల్లా చేనుల అగ్రహారానికి చెందిన మణి, ద్వితీయస్థానంలో చోడమాంబికా, తృతీయస్థానంలో నవీన్, నాల్గోస్థానంలో కోటనందూరుకు చెందిన శివరామరాజు బ్రదర్స్ నిలిచారు. వారికి బహుమతులు అందించారు.

వడదెబ్బతో యాచకుడి మృతి


మృతిచెందిన యాచకుడు

ఎటపాక, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): వడదెబ్బతో యాచకుడు మృతిచెందిన ఘటన మంగళవారం ఎటపాకలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని భద్రాచలం, ఎటపాక మధ్య తిరుగుతూ భిక్షాటన చేస్తున్న ఓ వృద్ధుడు మంగళవారం ఎటపాకలో పొలాల్లోకి వెళ్లాడు. జామాయిల్ తోటలో కూర్చొని వడదెబ్బకు గురై మృతిచెందాడు. పోలీసులు అతడి ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో ఉంచి ఆచూకీకి చూస్తున్నారు.

అతిగా మద్యం తాగి వ్యక్తి మృతి


మరణించిన సూరిబాబు

కొవ్వూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): అతిగా మద్యం తాగడంతో పాటు డీహైడ్రేషన్‌కు గురై వ్యక్తి మృతిచెందినట్టు పట్టణ హెడ్‌కానిస్టేబుల్ ఎం.సత్యనారాయణ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. కోనసీమ జిల్లా కపిలేశ్వరపురానికి చెందిన మసకపల్లి సూరిబాబు (45) వారంరోజుల క్రితం తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు గౌతమీనగర్‌లో ఉంటున్న సోదరుడైన హరికృష్ణ ఇంటికి వచ్చాడు. అతడికి మద్యం అలవాటు ఉండడంతో మంగళవారం ఉదయం మద్యం కోసం బయటకు వెళ్లాడు. ఈ క్రమంలో నందమూరు బైపాస్ రోడ్డులోని టానిక్‌బార్ ఎదురుగా మృతిచెంది ఉండటాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సూరిబాబు సోదరుడు హరికృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధుడి మృతి


నూకరాజు (ఫైల్)

తొండంగి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా బెండపూడి సెంటర్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బోనగిరి నూకరాజు (80) మృతిచెందాడు. బెండపూడికి చెందిన నూకరాజు గ్రామంలో పని ముగించుకుని తారకరామాకాలనీలో ఉన్న తన ఇంటికి వెళ్తుండగా కత్తిపూడి నుంచి విశాఖపట్నం వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. కాకినాడ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతిచెందినట్టు స్థానికులు తెలిపారు. మృతుడికి భార్యకుమారులు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

నల్లజర్ల, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మూగ జీవి మృతిచెందిన సంఘటన మంగళవారం నల్లజర్లలో జరిగింది. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లకు చెందిన రైతు గంటా శ్రీనివాసరావుకు చెందిన ఆవు పక్కరైతు ఆలపాటి శ్రీను చేనులో మేత మేస్తుండగా అక్కడే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ బూసింగ్ రాడ్ ఆవుకు తగిలి అక్కడిక్కడే మృతిచెందింది. ట్రాన్స్‌ఫార్మర్ కిందకు ఉందని మార్పు చేయాలని రైతులు చెబుతున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని రైతు శ్రీనివాసరావు ఆవేదన చెందాడు.


నల్లజర్లలో మృతిచెందిన ఆవు

పొట్టకూటి కోసం కేరళ వెళ్లి..

సముద్రంలో మురమళ్ల మత్స్యకారుడు గల్లంతు


వీరబాబు ఇంటి వద్ద విలపిస్తున్న భార్య, కుటుంబ సభ్యులు


సంగాని వీరబాబు(ఫైల్)

ఐ.పోలవరం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): పొట్టకూటి కోసం కేరళ వెళ్లిన మురమళ్ల మత్స్యకారుడు గల్లంతయ్యాడు. వివరాల ప్రకారం.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మురమళ్ళకు చెందిన మత్స్యకారుడు సంగాని వీరబాబు చేపల బోటుపై పనిచేసేందుకు కేరళ రాష్ట్రం వెళ్లాడు. సముద్రంలో బోటుపై చేపల వేటకు వెళ్లిన వీరబాబు ప్రమాదవశాత్తూ కాలు జారి సముద్రంలో గల్లంతయ్యాడు. నేవీ అధికారులు, కోస్ట్‌గార్డు సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ అతడీ ఆచూకీ లభ్యం కాలేదు. వీరబాబుకు భార్య, ఒక బాబు, ఆరు నెలల పాప, తల్లి ఉన్నారు. తమకు ఆధారమైన మగదిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర మనోవేదనతో తల్లడిల్లిపోతోంది. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి జిల్లా కలెక్టర్ ద్వారా కేరళ ప్రభుత్వంతో మాట్లాడి వీరబాబు మృతదేహాన్ని స్వగ్రామం చేర్చేలా చూడాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ముమ్మిడివరం నియోజకవర్గానికి చెందిన మహిళలు వీరబాబు ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరబాబు కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని కోరారు.

గిడజాంలో 11 నెలల బాలుడి మృతి

వైద్యం వికటించి మరణించినట్టు బంధువుల ఆరోపణ

న్యాయం చేయాలంటూ రహదారిపై ఆందోళన


మృతిచెందిన బాలుడు

రౌతులపూడి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం గిడజాం గ్రామంలో 11 నెలల బాలుడు చెక్కా హర్షవర్ధన్ మృతిచెందాడు. వైద్యం వికటించడం వల్లే బాలుడు మరణించాడంటూ గ్రామంలో రహదారిపై బాలుడి మృతదేహంతో బంధువులు ఆందోళన చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. రౌతులపూడిలో చంటిపిల్లల వైద్యుడు బ్రహ్మానందం దగ్గరకు హర్షవర్ధన్‌ను తల్లిదండ్రులు చెక్కా పాప, నాగదుర్గ మంగళవారం ఉదయం తీసుకెళ్లారని, వైద్యుడు పరిక్షించి మందులు ఇచ్చినట్టు బంధువులు తెలిపారు. ఇంటికి తీసుకెళ్లి మందులు పట్టినకొద్దిసేపటికి బాలుడు స్పృహ తప్పడంతో ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్టు అక్కడి వైద్యుడు తెలిపాడు. దీంతో మందులు వికటించడం వల్లే బాలుడు మృతి చెందాడని, న్యాయం చేయాలంటూ గిడజాంలో రహదారిపై వాహనాలు నిలిపివేసి ఆందోళన చేశారు. పోలీసులు స్పందించి చిన్నపిల్లల వైద్యుడిపై కేసు నమోదు చేశామని, విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

పోలీసుల అదుపులో అనుమానిత మహిళ


మహిళతో తుని రైల్వే పోలీసులు

తుని రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని రైల్వే పోలీసుల ముమ్మర తనిఖీల్లో మంగళవారం అనుమానిత మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఒకటో నెంబరు ప్లాట్‌ఫామ్‌పై ఆ మహిళ తప్పించుకునే ప్రయత్నంచేయగా పట్టుకుని ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా వివరాలు సేకరించారు. విశాఖపట్నం తాడిచెట్లపాలెనికి చెందిన పల్లి సంధ్య(29)గా గుర్తించారు. ఆమెపై చేబ్రోలు పోలీస్‌స్టేషన్లో నాన్ బెయిలబుల్ వారెంట్ ఉండగా తప్పించుకుని తిరుగుతున్నట్టు నిర్ధారణ అయ్యిందని తుని జీఆర్‌పీఎస్ ఎస్ఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. ఆమెను సంబంధిత పోలీసులకు అప్పగించేందుకు చర్యలు చేపడుతున్నట్టు ఎస్ఐ చెప్పారు.

ఇంటి నుంచి వెళ్లిపోయిన బాలుడి అప్పగింత


బాలుడిని అప్పగిస్తున్న ప్రత్తిపాడు ఎస్ఐ

ప్రత్తిపాడు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి అదృశ్యమైన బాలుడిని 12 గంటల్లోపే కనుగొన్నారు ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం. కాకినాడ జిల్లా ప్రత్తి పాడు మండలం టి.రాయవరానికి చెందిన ఎద్దు లక్ష్మీనారాయణ కుమారుడు లోవరాజు పదో తరగతి చదువుతున్నాడు. సక్రమంగా చదువుకోవడంలేదని తల్లి మందలించింది. దీంతో లోవరాజు ఇంటి వద్ద చెప్పకుండా సైకిల్ మీద బయటకు వచ్చి అదృశ్యమయ్యాడు. బాలుడి ఆచూకీ తెలియకపోవడంతో తల్లిదండ్రులు సోమవారం సాయంత్రం ప్రత్తిపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఎస్ఐ లక్ష్మీకాంతం రాత్రి 11గంటల సమయంలో గాలిస్తుండగా స్థానిక బస్టాండ్ వద్ద లోవరాజును కనుగొని మంగళవారం తల్లిదండ్రులకు అప్పగించారు. దీంతో ఎస్ఐను సీఐ సూర్య అప్పారావు, పలువురు అభినందించారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

కొవ్వూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యో): ఉద్యోగం ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు పట్టణ హెడ్‌కానిస్టేబుల్ ఆర్.సాంబమూర్తి తెలిపారు. వివరాల ప్రకారం..తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన మర్రి పవన్‌కుమార్‌కి రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి మీసాల అప్పలరాజు రూ.3,80,000 తీసుకున్నాడు. 2024 నవంబర్ నుంచి ఉద్యోగం ఇప్పించలేదు. అడగగా సరైన సమాధానం చెప్పక పోవడంతో పవన్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసినట్టు హెచ్‌సీ తెలిపారు.

మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



హుకుంపేట శిక్షణ కేంద్రంలో మహిళలతో ఎమ్మెల్యే గోరంట్ల

కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాల ప్రారంభంలో ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరం రూరల్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తూ వారి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. మండలంలోని శాటిలైట్ సిటీ, హుకుంపేట గ్రామాల్లో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాలను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించే అన్ని రకాల పథకాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. ఉపాధి శిక్షణలో భాగంగా శాటిలైట్ సిటీ కేంద్రంలో 120 మందిని, హుకుంపేట కేంద్రంలో 130 మందిని ఎంపిక చేశామన్నారు. వీరందరికీ 90రోజుల పాటు శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టుమిషన్లు అందిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. నేటి తరానికి అనుగుణంగా మోడ్రన్ పద్ధతుల్లో కుట్టే విధంగా శిక్షణ పొందాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్, ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవరావు, మజ్జి పద్మ, వాసిరెడ్డి రాంబాబు, పెండ్యాల రామకృష్ణ, దారా అన్నవరం, ఎంఎస్ఆర్ శ్రీను, ఎంపిడీవో శ్రీనివాసరావు, కార్యదర్శులు కాశీ విశ్వనాథ్, టి.కృష్ణ పాల్గొన్నారు.

కృత్రిమ మేధస్సు ప్రాధాన్యం పెరుగుతోంది

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : కృత్రిమ మేధస్సు ప్రాధాన్యత పెరుగుతున్నదని ఎల్‌టీఐ మైండ్ ట్రీ టెక్రాలజీ ఎవాంజలిస్ట్ సీనియర్ రీజనల్ డైరెక్టర్ శామ్యుయేల్ గల్లా అన్నారు. మంగళవారం రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో కళాశాల వాణిజ్య, నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో ఒక రోజు ఎక్స్‌టెన్షన్ ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శామ్యుయేల్ గల్లా పాల్గొని కృత్రిమ మేధ భవిష్యత్తు, ఈ-కామర్స్, డిజిటల్ ఎకానమీపై సమాచారం అందించారు. ప్రిన్సిపాలల్ రామచంద్ర ఆర్‌కే కృత్రిమ మేధస్సు ప్రాధాన్యతను వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీరామమూర్తి, పీవీవీ సత్యనారాయణ, ఏపీ అన్నపూర్ణ, బి.ప్రతిమ మాట్లాడారు. లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పరశురామ జయంతి

రాజమహేంద్రవరం కల్చరల్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): పరశురామ్ జయంతి సందర్భంగా స్థానిక లలితానగర్ భార్గవ కళ్యాణ మండపంలో మంగళవారం పరుశురామ పురస్కార ప్రదానోత్సవ సభ జరిగింది. పలు రంగాల్లో రాణిస్తున్న బ్రాహ్మణ నాయకులకు ఈ పురస్కారాలను ప్రదానం చేశారు. పరశురామ పురస్కార కమిటీ జ్యూరీ కమిటీ అధ్యక్షుడు దుర్వాసుల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని బ్రాహ్మణ మిత్ర సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మాదిరాజు శ్రీనివాస్ నిర్వహించారు. జమ్మి రామారావు, మంచిరాజు హేమలత, పిల్లలమర్రి మురళీకృష్ణ, నండూరి సుబ్బారావు, వాడ్రేవు శ్రీనివాసకుమార్, కొత్తపల్లి భాస్కరరామం, ప్రవీణ్, జోస్యుల సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి సూర్యకుమారి, కలగ సుబ్రమణ్యం, నందనవనం హరిప్రియ పురస్కారాలను పొందారు. కార్యక్రమంలో యల్లాప్రగడ సత్యనారాయణ, జి.రవిశంకర్, అవత్స శేఖర్ లక్ష్మణ్, నందనవనం జయకృష్ణ పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌గా రాజమహేంద్రి



విద్యార్థినికి హాల్ టిక్కెట్ అందిస్తున్న ఎమ్మెల్యే వాసు

ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరాన్ని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌గా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో విన్నర్ అకాడమీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కోసం ఉచితంగా అందిస్తున్న శిక్షణను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు పాలిసెట్ పరీక్ష హాల్‌టిక్కెట్లను అందించారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్న విన్నర్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ బత్తుల కిరణ్‌బాబును అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాజమహేంద్రవరంలో త్వరలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభించబోతున్నామన్నారు. ఈ నెల 30న జరిగే పాలిసెట్ పరీక్ష అందరూ జాగ్రత్తగా రాసి మంచి ర్యాంక్‌లు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బత్తుల కిరణ్‌బాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, క్రెడాయ్ సెక్రటరీ చల్లా బాల మురళీ, చింతపల్లి నాని పాల్గొన్నారు.

పన్నులపై 5 శాతం రాయితీకి నేటితో గడువు పూర్తి

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో ఇంటి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులపై 5శాతం రీబేటు బుధవారంతో ముగుస్తుందని కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థకు ప్రధాన ఆదాయ వనరులైన ఆస్తి పన్నులకు సంబంధించి 2025-26 సంవత్సరం పన్ను ఏక మొత్తంగా చెల్లించిన వారికి 5శాతం రిబేట్ కల్పిస్తూ ఇచ్చిన అవకాశం ఈనెల 30వ తేదీతో ముగుస్తున్నందున పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే పన్నుల బకాయిలపై వడ్డీని 50శాతం తగ్గిస్తూ ఇచ్చిన గడువు కూడా బుధవారంతోనే ముగుస్తుందని తెలిపారు. ఇంకా పన్నుల బకాయిలు ఉన్నవారు వెంటనే చెల్లించాలని చెప్పారు. బకాయిదారులకు సమాచారమివ్వాలని సచివాలయ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో ఉదయం 9గంటల నుంచి రాత్రి 7గంటల వరకు, కార్పొరేషన్‌లో కౌంటర్ వద్ద ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9గంటల వరకూ పన్నులు కట్టించుకుంటారని కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు.

వృత్తి విద్య నైపుణ్యం అలవర్చుకోవాలి

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే వృత్తివిద్య నైపుణ్యం అలవర్చుకోవాలని జిల్లా సమగ్రశిక్షా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్.సుభాషిణి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన వృత్తివిద్యా శిక్షకులకు ట్యాబ్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. దీనికి సుభాషిణి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృత్తివిద్య కోర్సుల్లో నైపుణ్యం సంపాదించిన వారు జీవితంలో త్వరగా స్థిరపడతారన్నారు. జిల్లా గర్ల్‌చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్తేరు రాణి మాట్లాడుతూ స్వయం ఉపాధికి వృత్తివిద్య కోర్సులు ఉపయుక్తమన్నారు. అనంతరం ఒకేషనల్ ఎడ్యుకేషన్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు, ఒకేషనల్ టీచర్స్ పాల్గొన్నారు.

బీజేపీ రాజ్యసభ అభ్యర్థికి ఎమ్మెల్యే నల్లమిల్లి శుభాకాంక్షలు



అనపర్తి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న బీజేపీ నాయకుడు పాక వెంకట సత్యనారాయణకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం విజయవాడలో సచివాలయంలో నామినేషన్ వేసేందుకు వచ్చిన సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్‌యాదవ్, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాసరావు, ఈశ్వరరావు, పార్థసారథి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఉన్నారు.

శ్రీకుమార సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో పూజలు

బిక్కవోలు, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): బిక్కవోలులోని ప్రాచీన శ్రీకుమారసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. స్వామి జన్మదిన నక్షత్రమైన కృత్తిక, స్వామికి ప్రీతికరమైన మంగళవారం కలసి రావడంతో జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలి వచ్చారు. కుజ, రజ, నేత్ర, సర్ప దోష నివారణార్థం ఆలయ అర్చకులు సన్నిధిరాజు సుబ్రహ్మణ్య శర్మ, కొడమంచిలి సత్యనారాయణశర్మల ఆధ్వర్యంలో భక్తులు స్వామికి అభిషేకాలు చేసారు. ఎమ్మెల్యే సతీమణి నల్లమిల్లి మహాలక్ష్మి, కుమార్తె సనాతని స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ఈవో ఆకెళ్ల భాస్కర్ భక్తులకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.

దళిత సమస్యలపై అవగాహన ఉన్న ఇద్దరు కౌన్సిలర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): దళితుల సమస్యలపై క్షేత్రస్థాయిలో అవగాహన కలిగిన ఇద్దరు రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగులను కౌన్సిలర్లుగా నియమించడానికి ఆయా వర్గాల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి ఎంఎస్ శోభారాణి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్, ఎంపవర్‌మెంట్ న్యూఢిల్లీ వారు పౌరహక్కుల రక్షణ చట్టం, అత్యాచారాల నిరోధక చట్టం ద్వారా బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు నేషనల్ హెల్ప్‌లైన్ ఎగెనెస్ట్ అట్రాసిటీ ఆవిష్కరణ సందర్భంగా ఈ నియామకాలు చేపడుతున్నారని తెలిపారు. దళిత సమస్యలపై అవగాహన కలిగిన రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగులు మే 4వ తేదీలోగా రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని ఎస్సీ సంక్షేమ అధికారి, సాధికారత అధికారి కార్యాలయంలో సంప్రదించాలని, దరఖాస్తులు అందజేయాలని సూచించారు. అభ్యర్థుల ఎంపికలో జిల్లాలో నివాసం ఉండే వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు.

నేడే పాలిసెట్



గైట్‌లో పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్‌జేడీ

పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఆర్‌జేడీ సత్యనారాయణమూర్తి

రాజానగరం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 30న జరుగనున్న ఆంధ్రప్రదేశ్ పాలిసెట్-2025 ప్రవేశ పరీక్షను దృష్టిలో ఉంచుకుని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రెండు పరీక్షా కేంద్రాలను సాంకేతిక విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జె.సత్యనారాయణమూర్తి మంగళవారం పరిశీలించారు. గైట్ పాలిటెక్నిక్ కళాశాల, ఆర్‌కే బ్లాక్‌లను సందర్శించిన ఆయన, పరీక్షా ఏర్పాట్లను సమీక్షించి సంతృప్తి వ్యక్తంచేశారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆయన సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం తాగునీటి సరఫరా వంటి మరికొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా గైట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పీజీ రామానుజం మాట్లాడుతూ పాలిసెట్-2025 ప్రవేశ పరీక్ష కోసం జీజీయూ ప్రాంగణంలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాల్లో మొత్తం 1791 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారన్నారు. విద్యార్థులు వేర్వేరు వాహనాలలో గైట్ కళాశాల ప్రవేశ ద్వారం వద్దకు చేరుకున్న తర్వాత వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక రవాణా సదుపాయాన్ని మెయిన్ గేట్ వద్ద నుంచి అందుబాటులోకి తీసుకొచ్చారు. అలాగే తూర్పుగోనగూడెంలోని ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజనీ రింగ్ కళాశాలలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ సుమారు 800 మంది పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. కార్యక్రమంలో బొమ్మూరు జీఎంఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ నాగేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్స్ టి.రామారావు, కె.కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బీవీసీలో రెండు పరీక్షా కేంద్రాలు

దివాన్‌చెరువు, ఏప్రిల్29 (ఆంధ్రజ్యోతి): ఏపీ పాలిసెట్ పరీక్షకు రాజానగరం మండలం పాలచర్లలోని బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు కె.నగేష్, కె.వీరబ్బాయి తెలిపారు. ఈ రెండు కేంద్రాలలోనూ కలిపి 800 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని చెప్పారు. బుధవారం ఉదయం గం 11 నుంచి 1గంట వరకూ పరీక్ష జరుగుతుందని చెప్పారు. కళాశాలలో ఏర్పాటు చేసిన పాలిసెట్ పరీక్ష కేంద్రాల్లో జరుగుతున్న ఏర్పాట్లను ఆర్‌జేడీ జె.సత్యనారాయణమూర్తి, పరిశీలకులు బి.సతీష్, మేరీ మంగళవారం పరిశీలించారు.

మెగా జాబ్‌మేళా 9కి వాయిదా

నిడదవోలు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): నిడదవోలు ఎస్వీడీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మే నెల మూడో తేదీన జరగాల్సిన మెగా జాబ్ మేళా అదే నెల తొమ్మిదో తేదీకి వాయిదా పడింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ విషయాన్ని నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగులు గమనించాలని అందులో పేర్కొన్నారు.

శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మిడియం బాబూరావు

మాజీ ఎంపీ మిడియం బాబూరావు

పలు చోట్ల వేసవి శిక్షణ శిబిరాలు

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): పౌరులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకుడు, మాజీ ఎంపీ మిడియం బాబూరావు అన్నారు. మంగళవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని రాజమహేంద్రవరంలోని టౌన్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ జీవితంలో సైన్స్ ప్రాధాన్యం ఎనలేనిదని, జీవ పరిణామ క్రమంలో మానవుడి ప్రశ్నించే తత్వం, ఆలోచనలే అభివృద్ధికి పునాది వేశాయన్నారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే సర్వతోముఖాభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి ఎన్.రవిబాబు మాట్లాడుతూ వివిధ అంశాలపై 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి వేదిక అధ్యక్షుడు కె.భీమయ్య అధ్యక్షత వహించారు. తొలిరోజున పిల్లలకు కథారచనపై ఎం.మల్లికార్జునరావు, బాలల గేయాలపై వై.పైడియ్య, స్పోకెన్ ఇంగ్లీష్‌పై చెక్క తాతారావు శిక్షణ ఇచ్చారు. సీహెచ్ శ్రీరాములు, హెచ్‌ఎం సూరిబాబు పాల్గొన్నారు.

రంగంపేట: స్థానిక శాఖాగ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతుల రెండో రోజున విద్యార్థులతో ధ్యానం చేయించారు. అనంతరం తెనాలి రామకృష్ణుడు నీతికథలను విద్యార్థులకు బోధించారు. ఉపాధ్యాయుడు కె.రాజు జనరల్ నాలెడ్జ్‌పై, టి.శంకర్ బాలల గేయాలపై శిక్షణ ఇచ్చారు. బాలల గేయాలు ఆలపించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి నల్లమిల్లి రామకోటేశ్వరరావు విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీకి పాముకాటు

తప్పిన ప్రాణాపాయం

సీతానగరం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ మహిళా కూలీని పాము కాటేయడంతో అస్వస్థతకు గురైంది. మండలంలోని ఇనుగంటివారిపేట గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పథకంలో భాగంగా 101 మంది కూలీలు కాలువ పూడికతీత పనులకు వెళ్లారు. కాలువలో పూడిక తీస్తుండగా గ్రామానికి చెందిన మహిళా కూలీ కానేటి శాంతమ్మను కుడి కాలు మడమ వద్ద పాము కాటువేయడంతో కేకలు వేసింది. దీంతో తోటి కూలీలు ప్రథమ చికిత్స చేశారు. సమాచారం అందుకున్న ఏపీవో బీవీ సత్యవతి సంఘటనా స్థలానికి చేరుకుని శాంతమ్మను సీతానగరం పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం మెరుగ్గా ఉన్నట్టు స్థానికులు తెలిపారు.

క్లీనింగ్ వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ప్రయాణికులకు స్వల్ప గాయాలు



కడియం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): పొట్టిలంక జాతీయ రహదారిపై మంగళవారం ఆర్టీసీ బస్సు, రోడ్డు క్లీనింగ్ చేసే వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. రావులపాలెం నుంచి ప్రయాణికులతో వస్తున్న ఆర్టీసీ బస్సు రోడ్డును క్లీనింగ్ చేసే వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది.దీంతో బస్సు డ్రైవరుకు తీవ్రగాయాలయ్యాయి. ప్రయాణికులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది.

సమష్టి భాగస్వామ్యంతో బాల్యవివాహాలకు అడ్డుకట్ట

రాజమహేంద్రవరం సిటీ,ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలో అందరు భాగస్వాములు కావాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.అచ్చియ్యమ్మ అన్నారు. స్థానిక నెహ్రూనగర్ కమ్యూనిటీ హాలులో కిషోర బాలికలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు ఎవ్వరు చేసినా తమకు సమాచారం అందించాలన్నారు. అలాగే బాలల అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఎస్‌కేలు ప్రియదర్శిని, మణికుమారి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి



సమావేశంలో మాట్లాడుతున్న టీకే విశ్వేశ్వరరెడ్డి

» మేడే నాడు కాంగ్రెస్ పార్టీలో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

» జిల్లా అధ్యక్షుడు టీకే

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): విద్యుత్ రీచార్జి స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో రాష్ట్రంలో విద్యుత్ మీటర్లకు సంబంధించిన అన్ని హక్కులను అదానికి జగన్ కట్టబెట్టారని, ప్రధాని మోదీ కనుసన్నల్లోనే జరిగిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా దానినే అమలు చేస్తోం దని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు వాడితే మన విద్యుత్ వినియోగం మన ఆధీనంలో ఉండదని,సాంకేతికతంగా ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. మేడే రోజున కాంగ్రెస్ పార్టీ లో ఉన్న డ్రైవర్లకు రూ.10 లక్షల పో స్టల్ ఇన్సూరెన్స్ చేయిస్తున్నామన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఈ ప్రక్రియ చేస్తామన్నారు. 30 మందితో పార్టీ జిల్లా కమిటీని పీసీసీ అధ్యక్షురాలు షర్మిళారెడ్డి ప్రకటించారని చెప్పా రు. పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ మా ట్లాడుతూ మే మొదటి వారం నుంచి రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ వడయార్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి లక్ష్మీనారాయణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నగర అధ్యక్షుడు అబ్దుల్లా షరీఫ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మోతా శారద, బత్తిన చంద్రరావు, బిల్డర్ బాబి, వై.శ్రీనివాస్, పట్నాల శ్రీనివాసరావు, తాడాల కొండరాజు, మణి పాల్గొన్నారు.

జిల్లాలో ఐదు చోట్ల ప్రత్యేక సదరం శిబిరాలు

- త్వరలో నిడదవోలు సీహెచ్‌సీలో కూడా ..
- రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రిలో మౌలిక సదుపాయాలకు చర్యలు
- వైద్యాధికారుల సమీక్షలో కలెక్టర్ ప్రశాంతి



సమావేశానికి హాజరైన అధికారులు, (ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఐదుచోట్ల ప్రత్యేక సదరం వెరిఫికేషన్ క్యాంపులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్టు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. త్వరలో నిడదవోలు సీహెచ్‌సీ పరిధిలో కూడా ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాజమహేంద్రవరం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ బోధనాసుపత్రి సూపరింటెండెంట్, ఇతర సమన్వయశాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 32,500 మంది దివ్యాంగ పింఛన్ల తనిఖీ, రీ వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహిస్తుండగా, గత మూడు నెలల్లో 10,500 దివ్యాంగ పింఛన్లు తనిఖీ చేశామన్నారు. ఇంకా సుమారు 21 వేల దివ్యాంగ పింఛన్లు తనిఖీ చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం, అనపర్తి, కడియం, కొవ్వూరు, గోపాలపురంలో దివ్యాంగ పింఛన్ల వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతోందన్నారు. కాగా, రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రిలో ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందజేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ప్రధానంగా ఆర్థోపెడిక్ విభాగంపై ప్రత్యేక దృష్టిసారించాలని, పిల్లల విభాగంలో వెంటిలేటర్లు, కార్డియాలజిస్ట్ స్పెషలిస్ట్ వైద్యుల కోసం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలన్నారు. అలాగే చిన్నారులు ఎక్కువ మంది కుక్కకాటు బారిన పడుతున్నారని, దీనిపై నగరపాలక సంస్థ అధికారులు, పంచాయతీ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఎక్కువ కేసులు నమోదవుతున్న ప్రాంతాల్లో స్టెరిలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీలు, సిఫారసులకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతస్థాయి అధికారులకు పంపించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ బోధనాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.లక్ష్మీసూర్యప్రభ, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సౌభాగ్యలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

లక్ష్మీగణపతికి ఆలయానికి పాదయాత్ర



పాదయాత్రగా వెళుతున్న ఎమ్మెల్యే సతీమణి మహాలక్ష్మి

మొక్కు చెల్లించిన ఎమ్మెల్యే సతీమణి మహాలక్ష్మి

అనపర్తి, ఏప్రియల్ 29 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సతీమణి మహాలక్ష్మి బిక్కవోలు లక్ష్మీగణపతికి మొక్కు చెల్లించుకునేందుకు అనపర్తి మండలం రామవరం నుంచి బిక్కవోలు లక్ష్మీగణపతి ఆలయానికి మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. రాయవరం, పందలపాక మీదుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులు, వారి కుమార్తె సనాతని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. గత ఏడాది ఎన్నికల్లో నల్లమిల్లి విజయం సాధిస్తే పాదయాత్ర చేస్తానని మొక్కుకున్నానని అది ఇప్పుడు చెల్లించుకున్నానని మహాలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో మహాశక్తి నేతలు జుత్తుగ సూర్యకుమారి, కర్రి శేషారత్నం, పోతంశెట్టి సుభాషిణి, బేరా వేణమ్మ, చిట్టిబాబు చౌదరి, రెడ్డి శ్రీనివాసరావు, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మే 6న ఢిల్లీలో పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ వచ్చేనెల 6న న్యూఢిల్లీలోని ఆంధ్ర భవన్‌లో నిర్వహిస్తున్నామని ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ ప్రతాప్ సిన్హా కొమ్మనాపల్లి తెలిపారు. స్థానిక సెయింట్‌పాల్స్ చర్చ్ ప్రాంగణంలో ప్రవీణ్ పగడాల సంస్మరణ కూడిక నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ సిన్హా మాట్లాడుతూ మే 1న వ్యక్తిగత ప్రార్థనలు చేస్తామని 6న ఢిల్లీలో సంస్మరణ సభ నిర్వహిస్తామన్నారు. 2026 మార్చి 24ను ది డే ఆఫ్ యూనిటీగా చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పాస్టర్ల ప్రవీణ్ సంస్మరణ కూడికలో పాల్గొన్నారు. మనమంతా భారత దేశ పౌరులమని రాజ్యాంగానికి లోబడి ఉన్నామని క్రీస్తు మార్గాన్ని ఇష్టపడుతున్నామని ఇది మన హక్కు అని అన్నారు.

ముగ్గురు అదృశ్యం

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు అదృశ్యమయ్యారని పోలీసులు తెలిపారు.స్థానిక బాలాజీపేటలోని రామకృష్ణనగర్‌కు చెందిన 50 ఏళ్ల వెంపటి నాగరాజు ఈనెల 26 నుంచి కనిపించడలేదని అతడి కుమారుడు సాయికుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. లాలాచెరువు సమీపంలో నివాసం వుండే 30 ఏళ్ల సాయిరాజు ఈ నెల 28 నుంచి కనిపించడంలేదని అతడి తల్లి సత్యవతి ఫిర్యాదు చేశారు.అలాగే బొమ్మూరు పరిధిలోని వెంకటగిరి కొండకు చెందిన ఎం.సంధ్య అనే 23 ఏళ్ల వివాహిత ఈ నెల 29న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొమ్మూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వినియోగదారులతో మర్యాదగా మెలగాలి

డీసీపీసీ సభ్యుడు అనంతరావు

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): పెట్రోల్ బంకులకు వచ్చే వినియోగదారుల పట్ల సిబ్బంది చాలా మర్యాదగా మెలగాలని జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు సూచించారు. ఎక్కువ మంది వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు మంగళవారం ఆయన గోకవరంలోని భారత్ పెట్రోల్ బంకును పరిశీలించారు. బంకులో వినియోగదారులకు తాగునీరు, ఫస్ట్‌ఎయిడ్ కిట్, మరుగుదొడ్డి తదితర సేవలు ఉచితంగా అందించాలని బంకు నిర్వాహకులకు సూచించారు. వినియోగదారులు తమ ఫిర్యాదులను తప్పక లీగల్ అండ్ మెట్రాలజీ, సివిల్ సప్లయి అధికారులకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా గ్యాస్ సిలెండర్ల విషయంలో అధిక ధరలు వసూలు చేస్తే సంబంధిత అధికారులతో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు.

దౌర్జన్యంగా బైక్ లాక్కెళ్లాడు

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం రూరల్ మండలం తొర్రేడు గ్రామానికి చెందిన ఎం.పండు మంగళవారం బైక్‌పై రాజమహేంద్రవరం క్వారీ సెంటర్ డీమార్ట్ వద్దకు వచ్చి తిరిగి వెళ్తుండగా కార్తీక్ అనే రౌడీషీటర్ తన బైక్‌ను దౌర్జన్యంగా లాక్కెళ్లాడని పండు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో త్రీటౌన్ పోలీసులు కేసునమోదు చేశారు.

కొవ్వూరులో వర్షం

కొవ్వూరు, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి) : పట్టణం, మండలంలో మంగళవారం రాత్రి చల్లని గాలులతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుంచి భానుడి ప్రతాపంతో ప్రజలు అల్లాడిపోయారు. రాత్రి వాతావరణం చల్లబడడంతో ఉపశమనం పొందారు.



రాజమహేంద్రవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 41.0 (మంగళవారం)
కనిష్ఠం : 25.0



మంగళవారం మధ్యాహ్నం యంత్రంతో చల్లబరిచారు..

భానుడి మంటలు..వరుణుడి చల్లదనం!

రాజమహేంద్రవరం సిటీ,ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): వాతావరణం దోబూచులాడుతోంది.. పగలు ఎండ దంచేస్తోంది..రాత్రయ్యేసరికి వరుణుడు వచ్చేస్తున్నాడు..గత రెండు రోజులుగా ఇదే పరిస్థితి..ఉదయం నుంచి సాయంత్రం వరకూ జిల్లాలో ఎండలు చూస్తే మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు తారాస్థాయికి చేరుతున్నాయి.రాజమహేంద్రవరంలో మంగళవారం 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.గత పదిరోజులుగా 40 నుంచి 41 మధ్య ఉష్ణో గ్రతలు నమోదవుతున్నాయి.. భానుడి దెబ్బకు జనం బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. చల్లదనం కోసం ఎదురుచూస్తున్నారు. చాలా మంది ఉదయం నుంచి రాత్రి ఏసీ గదుల్లో సేదతీరుతున్నారు. అయితే గత రెండు రోజులుగా సాయంత్రం అయ్యే సరికి వరుణుడు చల్లబరిచేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం 6:30 గంటలకు ఆకాశం మేఘావృతమై నగరం చల్లబడింది.రాత్రి 7 గంటలకు వర్షం ప్రారంభమై సుమారు గంట పాటు కురిసింది. దీంతో నగరంలో ఉదయం నుంచి ఎండవేడిమితో విలవిల్లాడిన ప్రజలు వానతో సేదతీరారు. మెయిన్ రోడు, గోకవరం బస్టాండ్, కంబాలచెరువు, కోరుకొండ రోడ్డు, పేపరుమిల్లురోడ్డు, స్టేడియం రోడ్డు, కోటిపల్లి బస్టాండ్ తదితర ప్రాంతాల్లో వర్షపు నీరు పోటెత్తింది.బుధవారం ఎండతీవ్రత పెరుగుతుందని జనం భయపడే పరిస్థితి ఉంది.



మంగళవారం మధ్యాహ్నం ఎండకిలా..




మంగళవారం రాత్రి కుమ్మేస్తున్న వరుణుడు

గావు..కేక



ఇంత దారుణమా : గోమాత చాలా శుభ్రంగా ఉంటుంది.. ఒక్కసారి తొక్కినా.. తిన్నా మళ్లీ ముట్టదు.. శుచిగా ఉండాల్సిందే.. కాకినాడలో చూశారా.. గ్రౌండ్‌లో ఎండుగడ్డి పడేశారు.. అదే తొక్కి.. అదే తినాలి పాపం..

గో..వ్యథ!



అంబా అన్నా.. ఆలకించరేమయ్యా!

ఈ ఒక్క గోవు చాలు.. గోశాలల్లో గోవులు ఎలా ఉన్నాయో చెప్పడానికి.. ఈ గోవు ఎక్కడుందో తెలుసా.. రాజమహేంద్రవరం శ్రీగౌతమి గో సంరక్షణ కేంద్రం.. ఈ కేంద్రానికి రూ.1.20 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నాయి.. నెలకు సుమారు రూ.లక్ష ఆదాయం వస్తోంది. అదిగాక సుమారు 15 ఎకరాల భూమి కూడా ఉంది.. అయినా ఈ కేంద్రంలో గోవులు ఇలా బక్కచిక్కి ఉంటున్నాయి. ఈ సంరక్షణ కేంద్రానికి చేరువగానే జిల్లా ఎండోమెంట్ అధికారి ఉన్నారు.. అయినా ఏ ఒక్కరూ అటువైపు కన్నెత్తి చూడరు.. గోవుల పేరు చెప్పి మేత మాత్రం మేసేసేవారు ఎక్కువయ్యారు.. ఇకనైనా అధికారులు గోశాలలపై దృష్టి సారించాల్సి ఉంది..

గోవులా.. జీవచ్ఛవాలా?

అంబా..అంబా అని పిలిచినా ఆలకించేవారే కరువవుతున్నారు.. ఆలయంలో గోవు కనిపిస్తే మొక్కుతారు.. అదే గోవు ఇంటికి వస్తే ఛీకొడతారు.. రోడ్డుపై బక్కచిక్కి కనిపిస్తున్నా ఏ ఒక్కరూ కన్నెత్తి చూడరు.. హైందవ ధర్మంలో గోవును సకల దేవతా స్వరూపంగా ఆరాధిస్తారు. గోమాత అంటారు. ఆవు పాలను అమ్మపాలతో సమానంగా భావిస్తారు.. అంతటి ప్రాధాన్యం గోవుకు ఇస్తారు.. అందుకే పూర్వం గోవులకు ఎక్కడికక్కడ గోశాలలు నిర్మించారు.. గోవులకు దానాలు చేశారు. ఎన్ని చట్టాలుంటే ఏం లాభం.. ఎన్ని ఆస్తులుంటే ఏం లాభం.. గోవు నేడు బక్కచిక్కిపోతోంది.. ఏ గోవు బతుకు చూసినా కన్నీటి వ్యథగా మారి.. చివరకు గోవధశాలలకు తరలిపోతోంది. ఇటీవల తిరుపతి దేవస్థానం గోశాలలో ఆవుల మృతి ఆరోపణల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో గోశాలల్లో గోవ్యథపై ప్రత్యేక కథనం..

పట్టని..ఆవేదన

- గోశాలల్లో సంరక్షణ వట్టిమాటే
- మేతా లేదు.. నీళ్లూ అరకొరే
- ఎండిన డొక్కలు.. బేలచూపులు
- గాలికొదిలేస్తున్న వైనం
- దాతల సహకారమూ 'మేతే'
- రాజమండ్రిలో ఆకలి అరుపులు
- కాకినాడలోనూ పస్తులే
- అంతర్వేదిలోనూ ఇంతే
- అన్నవరంలో చూస్తే చింతే
- కన్నెత్తి చూడని అధికారులు



నిర్జీవ కారుణ్యం!

రాజమండ్రిలో అవినీతి మేతలు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వ నియంత్రణలో ఉన్న జిల్లాలోనే పెద్దది రాజమహేంద్రవరం భాస్కర్‌నగర్ శివారు శ్రీగౌతమీ గోరక్షణ సంఘం. ఈ గోకులంలో ఉన్న 95 గోవులు దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. గోశాలలోని నాలుగు షెడ్లలోనూ అపరిశుభ్రతకు కొదువలేదు. బిహారుకు చెందిన ఇద్దరు పనోళ్లు ఉన్నారు. కానీ ముగ్గురు నలుగురు రోజూ ఉంటారని లెక్కలు వల్లించడం గమనార్హం. అయినా పశువులు మాత్రం వ్యర్థాల్లోనే పొర్లాడుతున్నాయి. 1940లో శ్రీ కారుణ్యానంద స్వామీజీ ఆపన్నులను ఆదుకోవడానికి, గోవుల సంరక్షణకు శ్రీగౌతమీ జీవ కారుణ్య సంఘాన్ని స్థాపించారు. అప్పట్లోనే సంఘానికి మత్తె నారాయణమ్మ అనే దాత ఉదారంగా 15.40 ఎకరాలు ఇచ్చారు. 1972 నుంచి ఈ సంఘం ఎండోమెంట్ ఆధీనంలోకి వెళ్లింది. జీవ కారుణ్య సంఘం వృద్ధాశ్రమానికి మిగిలిన భూమిలో ఓ 4.43 ఎకరాలు గోశాలకు నామ మాత్ర లీజుతో దాఖలు పడింది. సంఘం పేరున రూ.1.20 కోట్ల వరకూ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, గోరక్షణ పేటలోని షాపులు ఉన్నాయి. డిపాజిట్లపై వడ్డీ, షాపుల అద్దెల ద్వారా నెలకు రూ.1 లక్ష వరకూ ఆదాయం సమకూరుతోంది. అయినా గోశాలలోని గోవులు ఎండిన డొక్కలతో ఎవరు వెళ్లినా తమ జీవితాలు బాగుపడతాయేమోనన్న ఆత్రుతతో బేల చూపులు చూస్తున్నాయి. దూడలు దయనీయ స్థితిలో కనిపిస్తున్నాయి. రెండు ఎకరాల్లో పండించిన గడ్డి ఎవరు మేస్తున్నారో తెలియదు. ఈ గోశాలకు 2019కి ముందు టీడీపీ ప్రభుత్వం ఏడాదికి రూ.4 లక్షలు ఇవ్వాలంటూ వాడపల్లి దేవస్థానాన్ని ఆదేశించింది. అయితే తర్వాత వైసీపీ పాలన రావడంతో ఆ ఆదేశాలు కాగితాలకే పరిమితమయ్యాయి. మూలధనంపై వచ్చే వడ్డీనే గోశాల మనుగడకు ఆధారం. అయితే లెక్కా పత్రాలు పక్కాగా లేని పరిస్థితి. కొందరు దాతలు తాము చేసిన సహాయానికి ప్రత్యుపకారంగా గోశాల నుంచి ఉపకారం పొందడం కూడా ఆదాయానికి గండిగా మారింది. ఈ గోసంరక్షణ కేంద్రం చెంతనే జిల్లా ఎండోమెంట్ అధికారి, ప్రాంతీయ ఎండోమెంట్ జాయింట్ కమిషనర్ ఉన్నా ఇక్కడి పరిస్థితిలో పెద్దగా మార్పేమీ లేదు.

అన్నవరాన చింతేగా!

అన్నవరం : రత్నగిరిలోని అన్నవరం దేవస్థానం గోశాలలో గోవులన్నీ బక్కచిక్కి కనిపిస్తున్నాయి. గోసంరక్షణ ట్రస్టు నుంచే కాకుండా వీటి సంరక్షణకు దేవస్థానం ప్రధాన అకౌంట్ నుంచి నిధులు కేటాయించాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు కానరావడం లేదు. గోశాలలో సుమారు 110 వరకు గోవులు ఉన్నాయి. ఆవులకు అందించే మేతను సెంట్రల్ స్టోర్స్ నుంచి గోశాలకు అందించి వాటికయ్యే వ్యయాన్ని గోసంరక్షణ ట్రస్ట్ నుంచి రికవరీ చేస్తున్నారు. రోజుకు సుమారు 30 లీటర్ల పాలను గోశాల నుంచి తీసుకెళ్తున్నా ఈ పాలకు మాత్రం దేవస్థానం ప్రధాన అకౌంట్ నిధుల నుంచి గోసంరక్షణ ట్రస్ట్‌కు జమచేయకపోవడం విశేషం. ఇక్కడ పచ్చగడ్డిని మరింత పెంచాల్సి ఉంది. దీనికోసం దేవస్థానం డిగ్రీ కళాశాల వెనక భాగంలో సుమారు 6 ఎకరాల్లో గోసంరక్షణకు పచ్చగడ్డి పెంచాలని ఇటీవల రత్నగిరికి విచ్చేసిన అటవీశాఖాధికారి నివేదించినా అదింకా కార్యరూపం దాల్చలేదు. గోశాలకు ఎవరైనా ఆవులు దానమిస్తే దాత నుంచి గోవుతోపాటుగా వాటి పోషణకు రూ.10,116 వసూలు చేస్తున్నారు. వీటి నుంచే ట్రస్ట్ నిధులు సమకూరుతున్నాయి. వీటిపై వచ్చే వడ్డీతో గోసంరక్షణ చేపడుతున్నారు. గోసంరక్షణపై దేవస్థానం ఉన్నతాధికారులు మరింత దృష్టిపెట్టాల్సిన ఆవశ్యకత ఉంది. గోరక్షణకు ఎన్ని చట్టాలు ఉన్నా నిరుపయోగమే.




అన్నవరంలో మేతకు కుమ్ములాటలే..



అంతర్వేదిలో ఆకలి కేకలు

అంతర్వేది: అంతర్వేదిలోని గోశాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. కనీసం గోవులకు కడుపు నిండా మేత లేని స్థితిలో అవి కొట్టుమిట్టాడుతున్నాయి.శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయం అధికారులే గోశాల నిర్వహణ పర్యవేక్షిస్తారు. గోవుల సంరక్షణకు ఒక అర్చకుడు, ఐదుగురు సిబ్బంది ఉన్నారు. గతంలో అంతర్వేది ఆలయానికి ఆనుకుని పచ్చగడ్డి, ఎండుగడ్డి తగిన మంచినీరు అందుబాటులో ఉండేది. ప్రస్తుతం అంతర్వేది పరిసర ప్రాంతాల్లో ఎటువంటి వ్యవసాయేతర భూములు సాగులో లేకపోవడం, పచ్చగడ్డి, ఎండుగడ్డి కొరత ఎక్కువగా ఉంది. దాతలు ముందుకొచ్చి ఎండుగడ్డి, దాణాను దానం చేయడంతో ఉన్న ఆవుల నిర్వహణ జరుగుతోంది. నెలకు రూ.లక్షా 50 వేలు ఖర్చుచేసి గోశాలను నిర్వహిస్తున్నామని ఆలయ అధికారులు చెబుతున్నా ఆ స్థాయిలో మాత్రం కనిపించడం లేదు. అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.



అంతర్వేదిలోనూ నకనకలే..



కాకినాడలో నిర్వహణకు ఐదుగురు ఉన్నా..ఏడాదికి రూ.36 లక్షలు ఖర్చు చేస్తున్నా ఇదీ దుస్థితి

కాకినాడలో కమిషనర్ చైర్మన్‌గా ఉన్నా ఇంతేగా!

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

నోరు లేని మూగజీవాలను పట్టించుకునే వారే కరువయ్యారు. కమిషనర్‌స్థాయి అధికారి చైర్మన్‌గా ఉన్న కాకినాడలో ఎస్‌పీసీఏ ఆధ్వర్యంలో నడుస్తోన్న గోసంరక్షణ కేంద్రంలో గోవులు అర్ధాకలితో అలమటిస్తూ..అవస్థలు పడుతున్నాయి. 2.7 ఎకరాల్లో ఉన్న కేంద్రంలో ప్రస్తుతం 215 వరకు గోవులు ఉన్నాయి. కబేళాలకు తరలిపోయే ఆవులను పట్టుకుని ఈ కేంద్రానికి తరలిస్తారు. ఈ కేంద్రం ప్రస్తుతం నగరపాలక సంస్థ అధికారుల అధీనంలో ఉంది. కాకినాడ మునిసిపల్ కమిషనర్ అడహక్ కమిటీ చైర్మన్‌గా ఉన్నారు. ఇద్దరు వర్కర్లు, ఒక వాచ్‌మన్, సూపర్‌వైజర్, వెటర్నరీ డాక్టర్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ గోశాల స్థలాన్ని ఆనుకుని షాపింగ్ కాంప్లెక్స్ ఉంది. వాటి అద్దెల ద్వారా వచ్చే ఆదాయాన్ని గోసంరక్షణ కేంద్రం నిర్వహణకు వినియోగిస్తుంటారు. వాస్తవానికి ప్రస్తుతం ఉన్న స్థలంలో 150 గోవులు ఉండాలి. కానీ అదనంగా మరో 70 పశువులను ఉంచారు. షెడ్లు అంతంతమాత్రంగానే ఉన్నాయి. అపరిశుభ్ర వాతావరణంలో గోవులు కాలం వెళ్లదీస్తున్నాయి. నగరపాలక అధికారులు వాటి సంరక్షణకు సిబ్బందినైతే ఉంచారే తప్ప వాటి నిర్వహణను గాలికొదిలేశారు. మంచినీటి తొట్టెల్లో నీళ్లు లేవు. గడ్డిని ఇష్టానుసారంగా నేలపై వేసేశారు. అసలే వేసవి కాలం.. గొంతెండుతున్న రోజులివి. ఈ సమయంలో వాటి గొంతులను తడిపే వారే కరువయ్యారు. గోవులకు ఏడాదికి రూ.36 లక్షలు ఖర్చు చేస్తున్నట్టు లెక్కల్లో చూపెడుతున్నారు.. అక్కడి పరిస్థితి చూస్తే మాత్రం అలా లేదు. 2017 ఆగస్టులో ఈ గోశాలలో అనారోగ్య సమస్యలతో 140 వరకు ఆవులు చనిపోయాయి. కానీ అప్పట్లో ఎఫ్‌ఐఆర్‌లో 20 ఆవులనే చూపించినట్టు సమాచారం. ప్రస్తుతం ఈ కేంద్రంలో అపరిశుభ్రత అలాగే ఉంది. కమిషనర్ చైర్మన్‌గా ఉన్నా నిర్వహణలో మార్పులేదు.

14 మంది కార్యదర్శులకు డీపీవో చార్జిమెమోలు

జీతాల వివరాలకు ఆదేశం

రాజమహేంద్రవరం రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా 14 పంచాయతీల్లో పరిమితికి మించి అడ్డగోలుగా సిబ్బందిని నియమించుకొని ఇష్టానుసారం జీతాలు చెల్లిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంచాయతీలకు సమకూరే ఆదాయంలో 50 శాతానికి మించి సిబ్బందికి జీత భత్యాలు చెల్లించాలి.ఈ నిబంధన అడ్డం పెట్టుకుని జీతాలు మించి చెల్లిస్తూ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. రాజానగరం మండలం మల్లంపూడిలో పంచాయతీకి వచ్చే ఆదాయంలో 53.80 శాతం, పుణ్యక్షేత్రంలో 52.70 శాతం చెల్లిస్తున్నారు. కడియం మండలం వీరవరంలో అత్యధికంగా 79.30 శాతం జీతాలకే వెచ్చిస్తున్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం వెంకటనగరం గ్రామంలో 77.18 శాతం జీతాలకు ఖర్చు చేస్తున్నారు.బిక్కవోలు మండలం పందలపాకలో 64.62 శాతం, రంగాపురంలో 55.36 శాతం చెల్లిస్తున్నారు. సీతానగరం మండలం పురుషోత్తపట్నంలో 60.06 శాతం,మునికూడలిలో 56.52 శాతం, సీతానగరంలో 52.49 శాతం చెల్లిస్తున్నారు. రంగంపేట మండలం ముకుందావరం గ్రామంలో 54.66 శాతం, పి.వీరంపాలెంలో 53.13 శాతం, దొడ్డిగుంటలో 50.02 శాతం, అనపర్తి మండలం దుప్పలపూడి గ్రామంలో 50.67 శాతం, పెరవలి మండలంలో 50.02 శాతం సిబ్బంది జీత భత్యాలకు ఖర్చు చేశారు. పంచాయతీరాజ్ జీవో ఎంఎస్ నెంబరు 57 ప్రకారం సమాధానం ఇవ్వాలంటూ డీపీవో శాంతామణి ఆయా పంచాయతీ కార్యదర్శులకు మెమోలు జారీ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

రెడ్‌క్రాస్ సొసైటీ కార్యకలాపాలు

విస్తృత పరచాలి : కలెక్టర్

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): : జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలను మరింత విస్తృత పరచాలని కలెక్టర్ ప్రశాంతి సూచించారు.కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రెడ్‌క్రాస్ జిల్లా అధికారులు, సొసైటీ సభ్యులతో సమీక్షించారు. రెడ్‌క్రాస్ సొసైటి సభ్యత్వాల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు.వచ్చే నెల 8న రెడ్ క్రాస్ డేను పురస్కరించుకుని ఐ డొనేషన్ సెంటర్, రక్తదాన శిబిరాలు నిర్వహించాలన్నారు. ప్రతి నెల ఒక కార్యక్రమంలా సొసైటి కార్యకలాపాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.జిల్లా యూనిట్‌ను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో రెడ్ క్రాస్ ప్రత్యేక అధికారి ఎస్.సరళావందనం, జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతరామమూర్తి , డీఆర్‌డీఏ పీడీ ఎస్‌వీఎస్ మూర్తి,కలెక్టరేట్ ఏవో ఎండి ఆలీ, క్రియాశీలక సభ్యురాలు డాక్టర్ మహాలక్ష్మి, రెడ్‌క్రాస్ యాక్టివిస్ట్ పి రాంబాబు, డిప్యూటి తహిసిల్దార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

8
జిల్లాలో ఐదు చోట్ల సదరం శిబిరాలు

దివ్యాంగ పింఛన్లపై వెరిఫికేషన్

రాజమహేంద్రవరంలో వేగపరిమితి పెట్టండి

- హైవేపై లైటింగ్‌కు మూడు నెలలా?
- ఆందోళనకరంగా ప్రమాదాలు
- టోల్ ఏజెన్సీలపై దృష్టి పెట్టండి
- డీఎల్‌ఆర్‌ఎస్‌సీ సమీక్షలో కలెక్టర్



డీఎల్‌ఆర్‌ఎస్‌సీ సమీక్షలో కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 29 (ఆంధ్ర జ్యోతి) : జాతీయ రహదారిపై లైటింగ్ ఏర్పాటుకు మూడు నెలలు అవసరమా..వాటికి టెండర్లు పిలవాలా? అత్యవసర పనులకు ప్రత్యా మ్నాయ మార్గాలు అన్వేషించుకోలేరా? అంటూ కలెక్టర్ అధికారులపై మండిపడ్డారు.కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం జిల్లా స్థాయి రహదారి భద్రత సంఘం (డీఎల్‌ఆర్‌ఎస్‌సి) సమావేశంలో ఎస్పీ డి.నరసింహకిశోర్‌తో కలిసి పలు సూచనలు చేశారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి..మరణాలు ఎక్కువయ్యాయన్నారు. అధికారులు ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టి కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రమాదాల తీవ్రతను ఉన్నతాధికారులకు తెలియజేయడంతో పాటు ఇప్పటి వరకూ తీసుకున్న చర్యల నివేదిక (ఏటీఆర్) ఇవ్వాలన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున ఐరాడ్ యాప్‌పై సంబంధిత శాఖల అధికారులు అవగాహన పెంచుకోవాలని చెప్పారు. రాష్ట్ర రహదారుల టోల్ ధరలు జాతీయ రహదారుల టోల్‌తో సమానంగా ఉన్నాయని, కానీ భద్రతా ప్రమాణాలు ఆ స్థాయిలో లేవన్నారు. రహదారి అభివృద్ధి సంస్థ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేయాలని,ఆదాయం మాత్రమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏజెన్సీలు సరైన ప్రమాణాలు పాటించకపోతే నోటీసులివ్వాలని ఆదేశించారు. అవసరమైతే కాంట్రాక్టర్లకు జరిమానా విధించాలన్నారు. రహదారి భద్రతా చర్యలు బాగా పెంచాలన్నారు. నగరంలో వేగపరిమితి పెట్టాలని,డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేయాలని,శిరస్త్రాణం(హెల్మెట్) లేని వారికి జరిమానాలు విధించాలని ఆదేశించారు.ఎస్పీ డి.నరసింహ కిశోర్ మాట్లాడుతూ మూడు నెలలో ప్రమాదాలు, మరణాలు రెట్టింపు అయ్యాయన్నారు. గామన్ బ్రిడ్జి నుంచి జీరో పాయింట్ వరకూ ప్రమాదాలు ఎక్కువ గా జరుగుతున్నాయన్నారు. జాతీయ రహదారిపై లైటింగ్ సమస్య ఉందని, రహదారుల పనులు చేపట్టినపుడు పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రవాణా, పోలీసు, ఇతర సమన్వయ శాఖల అధికారులతో మల్టీ డిసిప్లినరీ బృందాలు ఏర్పడి సంయుక్తంగా తనిఖీలు చేయాలన్నారు. నగరం పరిధిలో హెల్మెట్ ధరించనవసరం లేదనే అపోహ ఉందని.. ఎక్కడైనా ఎవరైనా సరే హెల్మెట్ ధరించాల్సిందేనన్నారు. సమావేశంలో ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ బి.వి.రెడ్డి, పలు శాఖల అధికారులు, ఎన్‌హెచ్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

అయ్యో పాపం మూగజీవం!

యథేచ్ఛగా గోవుల అక్రమ రవాణా



అయ్యో పాపం మూగజీవాలు.. యథేచ్ఛగా తరలిస్తున్నా పట్టించుకునే వారే కానరావడం లేదు.. అడపాదడపా పట్టుకుంటారు.. గోశాలలకు తరలించి వదిలేస్తారు.. మళ్లీ అవే గోవులను తరలించుకుపోతున్నారు.. పట్టుకుంటే ఉప యోగం ఏముంది.. ఇక్కడ పట్టుకుం టారు..గోశాలలో వదిలేస్తారంతే.. ప్రస్తుతం గోవుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగు తోంది.. ఎక్కడైనా పోలీస్ ఎదురైనా రూ.100.. రూ.200లు ఇస్తుంటే వదిలేస్తున్నారు.. కనీసం అయ్యోపాపం అనే ఊసేలేదు.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పశువుల సంతలు నిర్వహించే ప్రాంతాల నుంచి గోవులు ఎక్కువగా గోశాలలకు తరలిపోతున్నట్టు సమాచారం. తూర్పుగోదావరి జిల్లాలో అయితే గోకవరంలో పెద్ద పశువుల సంత జరుగుతుంది. ప్రతి వారం ఇక్కడ నుంచి అక్రమ రవాణా సాగుతున్నట్టు సమాచారం. అంతే కాకుండా అంబేడ్కర్ కోనసీమ జిల్లా ద్వారపూడి, ఆలమూరు తదితర ప్రాంతాల్లో పశువుల సంతలు జరుగుతున్నాయి. ఆ సంతల సాక్షిగా ఈ అక్రమ వ్యాపారం సాగుతోంది..అధికారులకు అంతా తెలిసినా చూసీ చూడనట్టు వదిలేస్తున్నారు.. గోవులను కుక్కికుక్కి తరలించేస్తున్నారు. గత నెల 17వ తేదీన రంగంపేటలో పోలీసులు ఒక ఐషర్ వ్యాన్ తనిఖీ చేయగా అందులో గోవులను ఇలా కుక్కేసి తరలించేస్తున్నారు. అయ్యా ఉన్నతాధికారులు గోవుల అక్రమరవాణాపై దృష్టి పెట్టండి.. గోవధ శాలలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయండి.. మూగజీవాలను కాపాడండి. - రంగంపేట



ఏడు డిపోలకు 750 ఎలక్ట్రికల్ బస్సులు



డిపో ఆవరణలో మొక్క నాటిన ఈడీ విజయరత్నం, పక్కన ఆర్టీసీ సిబ్బంది

కొవ్వూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ఏడు డిపోలకు 750 ఎలక్ట్రికల్ బస్సులు రానున్నాయని విజయవాడ జోన్ -2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయరత్నం తెలిపారు. కొవ్వూరు ఆర్టీసీ డిపోను ఆమె మంగళవారం ఆకస్మింగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా డిపో పరిధిలోని అన్ని విభాగాలను పరిశీలించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ ఆర్థిక ఇబ్బందులను బయటపడడానికి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రికల్ బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. రాజమహేంద్రవరం జిల్లాకు 50 బస్సులు రానున్నాయన్నారు. చార్జింగ్ పాయింట్లు పెట్టడానికి కొన్ని డిపోలను గుర్తించామన్నారు. ఒక్కో చార్జింగ్ పాయింటుకు రూ. 5 నుంచి 6 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. అనంతరం బస్సుస్టేషన్ ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ ఆవశ్యకత గురించి వివరించారు. డిపోలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. డిపో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచిన ఔట్‌సోర్సింగ్ స్వీపర్లకు నూతన వస్త్రాలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణాధికారి షర్మిలా అశోక, డిపో మేనేజర్ వైవీవీఎస్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ తరగతులు



తీపర్రులో శిక్షణ తరగతులకు హాజరైన విద్యార్థులు

పెరవలి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): తీపర్రు , ముక్కామల శాఖా గ్రంథాలయాల్లో మంగళవారం వేసవి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కామలలో రిసోర్స్‌పర్సన్లు కరుటూరి విశ్వనాథం, కామేశ్వరరావు, నాదెళ్ల పుష్పావతి పాల్గొని విద్యార్థులకు నీతి కథలు బోధించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే తీపర్రులో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. గ్రంథాలయ అధికారి విజయలక్ష్మి, ఎండీ ప్రియాంక, ఎన్. భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్ల: గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన కేంద్రాల్లో విద్యార్థులు ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడుపుతున్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో రెండోరోజైన మంగళవారం విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. నిర్వాహకుడు ఏవీ రమణ ఆధ్వర్యంలో చదరంగం, క్యారమ్స్‌తోపాటు జీకేపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రమణ కోరారు.



నల్లజర్ల శాఖా గ్రంథాలయంలో విద్యార్థులతో నిర్వాహకులు

మెగా జాబ్‌మేళా 9కి వాయిదా

నిడదవోలు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): నిడదవోలు ఎస్వీడీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మే నెల మూడో తేదీన జరగాల్సిన మెగా జాబ్ మేళా అదే నెల తొమ్మిదో తేదీకి వాయిదా పడింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ విషయాన్ని నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగులు గమనించాలని అందులో పేర్కొన్నారు.

నావలపై నిషేధిత వస్తువులు తరలిస్తే చర్యలు

• మత్స్యశాఖ జేడీ నిర్మలాకుమారి



కొవ్వూరు వీఐపీ ఘాట్‌లో మత్స్యకారులతో మాట్లాడుతున్న జేడీ నిర్మలాకుమారి

కొవ్వూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఫిషింగ్ లైసెన్స్ పొందిన బోటు యజమానులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని మత్స్యశాఖ జేడీ ఎన్. నిర్మలాకుమారి హెచ్చరించారు. కొవ్వూరు వీఐపీ ఘాట్‌లో మంగళవారం గోదావరి నదిలో చెక్క పడవలు (నావలు), తెప్పలు(ఫైబర్‌బోటు)లపై చేపలవేట చేసే మత్స్యకారులకు ఫిషింగ్ లైసెన్స్‌లపై అవగాహన సదస్సును ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ జీవో నెంబర్ 1012 ప్రకారం మత్స్యకారులకు గోదావరి నదిలో చేపలవేట చేసుకుని జీవనభృతిని పొందుటకు నావలు, తెప్పలు, విసురు వలలకు, తేలు వలలకు అనుమతులు అందిస్తూ లైసెన్సులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. చేపలవేటకు అనుమతులు పొందిన నావలలో ఇసుక రవాణా, మనుషుల రవాణా, నిషేధిత వస్తువులు రవాణా చేయడం నేరమన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతో పాటు, లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందన్నారు. పట్టణ సీఐ పి. విశ్వం మాట్లాడుతూ గోదావరి నదిపై ఉన్న రోడ్డు కం రైలు బ్రిడ్జి, గామన్‌బ్రిడ్జిలపై నుంచి ఆత్మహత్యకు పాల్పడినవారిని రక్షించడంలో మత్స్యకారులు అందిస్తున్న సహకారం మరువరానిదన్నారు. ఏ సమయంలో ఫోన్‌చేసినా తాతబ్బాయి స్పందించడంతో ఇటీవల గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినవారిలో 10 మంది వరకు రక్షించడం జరిగిందన్నారు. తాతబ్బాయికి రివార్డుకు సిఫారసు చేయాలని సూచించారు. మత్స్యకారులు మాట్లాడుతూ వేట నిషేధం సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం భత్యం అందించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడీ ఎస్.కె దిల్షద్, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ పి. కృష్ణవేణి, వీఎఫ్ఏలు టి. చక్రవర్తి, బి. నాగమణి, పర్యాటకశాఖ సీనియర్ అసిస్టెంట్ అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ... ఆవు మృతి



నల్లజర్లలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఆవు

నల్లజర్ల, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యంతో ఒక మూగజీవి మృతిచెందింది. నల్లజర్లకు చెందిన రైతు గంటా శ్రీనివాసరావుకు చెందిన ఆవు పక్క రైతు ఆలపాటి శ్రీను చేనులో మేత మేస్తుండగా ... అక్కడే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ బూసింగ్ రాడ్ కిందకు ఉండడంతో ఆ రాడ్ ఆవుకు తగిలి అక్కడిక్కడే మృతిచెందింది. ట్రాన్స్‌ఫార్మర్ కిందకు ఉందని, దాన్ని మార్పు చేయాలని పదే పదే రైతులు చెబుతున్నా ... విద్యుత్‌శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. సుమారు రూ.70 వేలు విలువ చేసే ఆవు చనిపోయిందని రైతు గంటా శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశాడు.

డిపో ఆర్థికాభివృద్ధిలో కండక్టర్ల పాత్ర కీలకం



ఆదర్శ ఉద్యోగులను సత్కరిస్తున్న డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు

నిడదవోలు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): డిపో ఆర్థికాభివృద్ధిలో కండక్టర్ల పాత్ర ఎంతో కీలకమని నిడదవోలు ఆర్టీసీ డిపో మేనేజర్ కే. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం డిపోలో అత్యధిక ఆదాయం తెచ్చిన ఆర్టీసీ కండక్టర్లను ప్రశంసిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా వారికి నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో డిపో యూనియన్ నాయకులు, సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆర్టీసీ ఉద్యోగుల రిలే దీక్షలు



డిపో వద్ద దీక్షలో పాల్గొన్న ఎన్ఎంయూ నాయకులు, ఉద్యోగులు

కొవ్వూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ ఉద్యోగులపై అక్రమ సస్పెన్షన్లు, రిమూవల్స్‌ను వెంటనే నిలుపుదల చేయాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకుడు వీకేఎం స్వామి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొవ్వూరు ఆర్టీసీ డిపో ఎదుట రెండోరోజైన మంగళవారం 18 రకాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రిలే దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలో ఎం.శ్రీనివాసరావు, సీహెచ్ఎస్ ప్రసాద్, బీ. శ్రీనివాసరావు, వీకేఎం స్వామి, ఎస్ఏఎస్ నారాయణ, కే.ముసలయ్య, ఎం.వీర్రాజు కూర్చున్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ఉద్యోగుల ఉద్యోగ భద్రతా సర్క్యులర్ 1/2019 ను తక్షణమే అమలుచేయాలని, అక్రమ సస్పెన్షన్లు, రిమూవల్స్‌ను వెంటనే నిలుపుదల చేసి, గ్యారేజీ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని, అలాగే తుని నుంచి కాకినాడ వరకు రిలీవింగ్‌కు వెళ్లిన డ్రైవర్లను వెనక్కి పంపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎండీ రఫీయుల్లాబేగ్, సీహెచ్‌వీ రమణ, ఎంఎస్ నారాయణ, ఎస్ఎస్ వాసు, కే. సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి : సీఐటీయూ



కార్మికులతో మాట్లాడుతున్న సీఐటీయూ నేత వెంకట్రావు

నల్లజర్ల, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): మేడేను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు కొక్కిరపాటి వెంకట్రావు పిలుపునిచ్చారు. మంగళవారం దూబచర్ల, పుల్లలపాడు, ఘంటావారిగూడెంలోని పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులను కలిసి ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో మేడే జెండా ఆవిష్కరించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో వీర్ల శేషగిరి, చంద్ర గిరి, శ్రీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నల్లజర్ల ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): నల్లజర్ల హైస్కూల్‌లో 1998-99 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు బుధవారం ఒక్కచోట కలుసుకోనున్నారు. దీనికి నీలం సుబ్బారావు, పాతూరి సురేష్ అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ అల్లాడ రామకృష్ణ కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమానికి పూర్వ విద్యార్థులంతా కుటుంబ సమేతంగా విచ్చేయాలని కోరారు.

కొవ్వూరులో వర్షం

కొవ్వూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : పట్టణం, మండలంలో మంగళవారం రాత్రి 6-30 నుంచి ఏడు గంటల సమయంలో చల్లని గాలులతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుంచి భానుడి ప్రతాపంతో ప్రజలు అల్లాడిపోయారు. రాత్రి వాతావరణం చల్లబడడంతో వేసవితాపం నుంచి ఉపశమనం పొందారు. అయితే అకాల వర్షంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలకు నష్టం వాటిల్లుతుందేమోనని వారంతా వాపోతున్నారు.

పన్నులపై 5 శాతం రాయితీకి నేటితో గడువు పూర్తి

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో ఇంటి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులపై 5శాతం రీబేటు బుధవారంతో ముగుస్తుందని కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థకు ప్రధాన ఆదాయ వనరులైన ఆస్తి పన్నులకు సంబంధించి 2025-26 సంవత్సరం పన్ను ఏక మొత్తంగా చెల్లించిన వారికి 5శాతం రిబేట్ కల్పిస్తూ ఇచ్చిన అవకాశం ఈనెల 30వ తేదీతో ముగుస్తున్నందున పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే పన్నుల బకాయిలపై వడ్డీని 50శాతం తగ్గిస్తూ ఇచ్చిన గడువు కూడా బుధవారంతోనే ముగుస్తుందని తెలిపారు. ఇంకా పన్నుల బకాయిలు ఉన్నవారు వెంటనే చెల్లించాలని చెప్పారు. బకాయిదారులకు సమాచారమివ్వాలని సచివాలయ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు, కార్పొరేషన్‌లో కౌంటర్ వద్ద ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9గంటల వరకూ పన్నులు కట్టించుకుంటారని కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు.

ఘనంగా పరశురామ జయంతి

రాజమహేంద్రవరం కల్చరల్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): పరశురామ్ జయంతి సందర్భంగా స్థానిక లలితానగర్ భార్గవ కల్యాణ మండపంలో మంగళవారం పరుశురామ పురస్కార ప్రదానోత్సవ సభ జరిగింది. పలు రంగాల్లో రాణిస్తున్న బ్రాహ్మణ నాయకులకు ఈ పురస్కారాలను ప్రదానం చేశారు. పరశురామ పురస్కార కమిటీ జ్యూరీ కమిటీ అధ్యక్షుడు దుర్వాసుల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని బ్రాహ్మణ మిత్ర సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మాదిరాజు శ్రీనివాస్ నిర్వహించారు. జమ్మి రామారావు, మంచిరాజు హేమలత, పిల్లలమర్రి మురళీకృష్ణ, నండూరి సుబ్బారావు, వాడ్రేవు శ్రీనివాసకుమార్, కొత్తపల్లి భాస్కరరామం, ప్రవీణ్, జోస్యుల సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి సూర్యకుమారి, కలగ సుబ్రమణ్యం, నందనవనం హరిప్రియ పురస్కారాలను పొందారు. కార్యక్రమంలో యల్లాప్రగడ సత్యనారాయణ, జి.రవిశంకర్, అవత్స శేఖర్ లక్ష్మణ్, నందనవనం జయకృష్ణ పాల్గొన్నారు.

పుష్కలంగా తాగునీరు : ఎంపీపీ



దేవరపల్లిలో బోరును పరిశీలిస్తున్న ఎంపీపీ దుర్గారావు

దేవరపల్లి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): దేవరపల్లిలో తాగునీటి కోసం నీటిబోరు, పైపులైన్‌కు మండల పరిషత్ నిధులు రూ. 15 లక్షలు, జల జీవన్ నిధులు రూ. 30 లక్షలతో బోరువేయడం జరిగిందని, దీనిద్వారా తాగునీరు పుష్కలంగా అందుతుందని ఎంపీపీ కేవీకే దుర్గారావు పేర్కొన్నారు. మంగళవారం యాదవోలు రోడ్డులో నీటిబోరు ట్రైల్సను ఆయన పరిశీలించి మాట్లాడుతూ దేవరపల్లి లో 12 బోర్ల నుంచి నిరంతరం నీటిసరఫరా జరుగుతుందన్నారు. అలాగే యాదవోలు రోడ్లలో తాగునీటి బోరు ద్వారా బీసీ కాలనీకి, శెట్టిబలిజ కాలనీ, మూడు బొమ్మల సెంటర్, చంద్రబాబు నాయుడు కాలనీకి నీరు అందజేస్తున్నామన్నారు. అనంతరం పలువిషయాలపై మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కడిమి రాజు, పంచాయతీ వార్డు సభ్యులు పచ్చా రామ్‌గోపాల్, మండల వైసీపీ ఉపాధ్యక్షుడు కామిశెట్టి దుర్గారావు, దుగ్గినప్రసాద్ పాల్గొన్నారు.

కృత్రిమ మేధస్సు ప్రాధాన్యం పెరుగుతోంది

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : కృత్రిమ మేధస్సు ప్రాధాన్యత పెరుగుతున్నదని ఎల్‌టీఐ మైండ్ ట్రీ టెక్నాలజీ ఎవాంజలిస్ట్ సీనియర్ రీజనల్ డైరెక్టర్ శామ్యుయేల్ గల్లా అన్నారు. మంగళవారం రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో కళాశాల వాణిజ్య, నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో ఒక రోజు ఎక్స్‌టెన్షన్ ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శామ్యుయేల్ గల్లా పాల్గొని కృత్రిమ మేధ భవిష్యత్తు, ఈ-కామర్స్, డిజిటల్ ఎకానమీపై సమాచారం అందించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీరామమూర్తి, పీవీవీ సత్యనారాయణ, ఏఏ అన్నపూర్ణ, బి.ప్రతిమ మాట్లాడారు. లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమష్టి భాగస్వామ్యంతో బాల్యవివాహాలకు అడ్డుకట్ట

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలో అందరు భాగస్వాములు కావాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.అచ్చియ్యమ్మ అన్నారు. స్థానిక నెహ్రూనగర్ కమ్యూనిటీ హాలులో కిశోర బాలికలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎస్‌కేలు ప్రియదర్శిని, మణికుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రేపు వియత్నానికి మంత్రి కందుల దుర్గేష్

• బుద్ధ భగవానుడి అవశేషాల ప్రదర్శనకు ప్రభుత్వం తరపున హాజరు



రాజమహేంద్రవరం, ఏప్రిల్ 29 (ఆంధ్ర జ్యోతి): వియత్నాంలో మే 1 నుంచి 6వ తేదీ వరకు జరగనున్న బుద్ధభగవానుడి అవశేషాల ప్రదర్శనకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెళ్లనున్నారు. దానికి భారత ప్రభుత్వం నుంచి కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్‌రిజిజుతో కలిసి మంత్రి వెళుతున్నట్టు పీఎంవో తెలిపింది. ఇది మంత్రి దుర్గేష్‌కు లభించిన ప్రత్యేక గౌరవమని రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు ప్రశంసించారు. భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలలో భద్రపరచిన కపిల్వాస్తు అస్థికలు, అవశేషాలను పటిష్ఠ భద్రత నడుమ న్యూఢిల్లీ నుంచి భారత వైమానిక దళానికి చెందిన ప్రత్యేక ఐఏఎఫ్‌లో తీసుకుని వెళ్లనున్నారు. వీటిని వియత్నాంలోని హోచిమిన్ నగరంలో ప్రదర్శిస్తారు. తనకు లభించిన ఈ అవకాశంపై మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌గా రాజమహేంద్రి

ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



విద్యార్థినికి హాల్ టిక్కెట్ అందిస్తున్న ఎమ్మెల్యే వాసు

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరాన్ని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌గా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక బీఆర్ అంబేద్కర్ భవన్‌లో విన్నర్ అకాడమీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కోసం ఉచితంగా అందిస్తున్న శిక్షణను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు పాలిసెట్ పరీక్ష హాల్‌టిక్కెట్లను అందించారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్న విన్నర్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ బత్తుల కిరణ్‌బాబును అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాజమహేంద్రవరంలో త్వరలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభించబోతున్నామన్నారు. ఈ నెల 30న జరిగే పాలిసెట్ పరీక్ష అందరూ జాగ్రత్తగా రాసి మంచి ర్యాంక్‌లు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బత్తుల కిరణ్‌బాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, క్రెడాయ్ సెక్రటరీ చల్లా బాలమురళీ, చింతపల్లి నాని పాల్గొన్నారు.

అతిగా మద్యం సేవించి ఒకరి మృతి



మృతిచెందిన సూరిబాబు

కొవ్వూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): అధికంగా మద్యం సేవించడంతో పాటు డీ హైడ్రేషన్‌కు గురై ... ఒక వ్యక్తి మృతి చెందినట్టు పట్టణ హెడ్‌కానిస్టేబుల్ ఎం. సత్యనారాయణ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. కపిలేశ్వరపురానికి చెందిన మనకపల్లి సూరిబాబు (45) వారంరోజుల క్రితం కొవ్వూరు గౌతమీనగర్‌లో ఉంటున్న సోదరుడైన హరికృష్ణ ఇంటికి వచ్చాడు. ఆయనకు మందు అలవాటు ఉండడంతో మంగళవారం ఉదయం మద్యం కోసం బయటకు వెళ్లాడు. ఈక్రమంలో నందమూరు బైపాస్ రోడ్డులోని టానిక్‌బార్ ఎదురుగా మృతిచెంది ఉండటాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సోదరుడు హరికృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

వ్యక్తిని గాయపర్చిన ఘటనలో కేసు

కొవ్వూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): పాత గొడవలను దృష్టిలో పెట్టుకుని ఓ వ్యక్తిని గాయపర్చిన సంఘటనపై కేసు నమోదు చేసినట్టు కొవ్వూరు పట్టణ సీఐ పి. విశ్వం తెలిపారు. వివరాలివి.. పట్టణంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన ప్రగడ పోసిబాబు మంగళవారం బస్టాండ్ సెంటర్ వద్ద ఉండగా, అతని స్నేహితుడు త్రిముక్తేశ్వరరావు వచ్చాడు. ఈక్రమంలో పాత గొడవలను తీసి ఘర్షణ పడ్డారు. ఈ ఘటనలో ముక్తేశ్వరరావు పోసిబాబును ఎడమకన్నుపై కొట్టి తీవ్రంగా గాయపర్చాడు. చికిత్స నిమిత్తం కొవ్వూరు ఆసుపత్రికి తరలించగా, అత్యవసర వైద్యం నిమిత్తం రాజమహేంద్రరానికి తరలించారు. ఆసుపత్రి నుంచి అందిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

మోసం చేసిన వ్యక్తిపై కేసు

కొవ్వూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యో): ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు పట్టణ హెడ్ కానిస్టేబుల్ ఆర్. సాంబమూర్తి తెలిపారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం... పట్టణానికి చెందిన మర్రి పవన్‌కుమార్‌కి రైల్వేలో ఉద్యోగం ఇప్పి స్తానని మీసాల అప్పలరాజు దఫదఫాలుగా రూ. 3,80,000 వరకు డబ్బు తీసుకున్నాడు. ఈ క్రమంలో తీసుకున్న నగదు గురించి అడుగగా సరైన సమాధానం చెప్పకుండా దాట వేసేవాడు. దీన్ని గ్రహించిన పవన్‌కుమార్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 2024 నవంబర్ నుంచి ఉద్యోగం ఇప్పించలేదు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హెచ్‌సీ సాంబమూర్తి తెలిపారు.

జిల్లాలో ఐదుచోట్ల ప్రత్యేక సదరం శిబిరాలు

• త్వరలో నిడదవోలు సీహెచ్‌సీలో కూడా ..
• రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రిలో మౌలిక సదుపాయాలకు చర్యలు
• వైద్యాధికారుల సమీక్షలో కలెక్టర్ ప్రశాంతి



సమావేశానికి హాజరైన అధికారులు, (ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఐదుచోట్ల ప్రత్యేక సదరం వెరిఫికేషన్ క్యాంపులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్టు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. త్వరలో నిడదవోలు సీహెచ్‌సీ పరిధిలో కూడా ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాజమహేంద్రవరం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ బోధనాసుపత్రి సూపరింటెండెంట్, ఇతర సమన్వయశాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 32,500 మంది దివ్యాంగ పింఛన్ల తనిఖీ, రీ వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహిస్తుండగా, గత మూడు నెలల్లో 10,500 దివ్యాంగ పింఛన్లు తనిఖీ చేశామన్నారు. ఇంకా సుమారు 21 వేల దివ్యాంగ పింఛన్లు తనిఖీ చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం, అనపర్తి, కడియం, కొవ్వూరు, గోపాలపురంలో దివ్యాంగ పింఛన్ల వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతోందన్నారు. కాగా, రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రిలో ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందజేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ప్రధానంగా ఆర్థోపెడిక్ విభాగంపై ప్రత్యేక దృష్టిసారించాలని, పిల్లల విభాగంలో వెంటిలేటర్లు, కార్డియాలజిస్ట్ స్పెషలిస్ట్ వైద్యుల కోసం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలన్నారు. అలాగే చిన్నారులు ఎక్కువ మంది కుక్కకాటు బారిన పడుతున్నారని, దీనిపై నగరపాలక సంస్థ అధికారులు, పంచాయతీ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఎక్కువ కేసులు నమోదవుతున్న ప్రాంతాల్లో స్టెరిలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీలు, సిఫారసులకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతస్థాయి అధికారులకు పంపించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ బోధనాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.లక్ష్మీసూర్యప్రభ, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సౌభాగ్యలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.